




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 27, జూలై, 2025








## సాయిరాం హాస్పిటల్‌లో క్యాన్సర్ చికిత్స

క్యాన్సర్ అనేది మరణశాసనం కాదు..!

మన అశ్రద్ధ మన అవగాహన లోపమే..!

క్యాన్సర్ మరణానికి దారి తీస్తుంది

- క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వార నయం చేయవచ్చు
- క్యాన్సర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం డాక్టర్ వెంకటేష్ పున్న (సర్జికల్ ఆంకాలజీ )వ్యాధి వైద్య నిపుణులు

వివరాలు 2 లో..

**ఖమ్మం సూర్య హెల్త్ విభాగం న్యూస్ :** అత్యాధునికమైన వైద్య సదుపాయాలతో పేద ప్రజలకు అందుబాటులో ఖచ్చితమైన మరియు నమ్మకమైన "క్యాన్సర్" వైద్యం ఇప్పుడు మన ఖమ్మం సాయిరాం హాస్పిటల్‌లో క్యాన్సర్ అనే పేరు వింటేనే ఎంతో హడలిపోతాం అలాంటిది మనకే క్యాన్సర్ వచ్చింది అంటే అంతే ఇక మనం బ్రతకము అని ఒక నిర్ణయానికి వస్తాం ఎందుకు అంటే .? ముఖ్యంగా దానికి సరియైన వైద్యం ఉన్నప్పటికీ ఆ సదుపాయాలు మనకు అందుబాటులో లేక.! మరియు దానికి అయ్యే ఖర్చులు అపరిమితంగా ఉండడంతో .. వీటిని దృష్టిలో పెట్టుకొని పేద ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కొరకు ఆధునిక వైద్యం అందించాలని లక్ష్యంతో పరిచయం అక్కర్లేని డాక్టర్ జంగాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సాయిరాం హాస్పిటల్ లో ఇప్పుడు క్యాన్సర్ చికిత్స








## అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన పల్లెలు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** దశాబ్దాలు మారుతున్న గిరిజన గ్రామాల రహదారుల దుస్థితి మాత్రం మారడం లేదు ఆళ్లపల్లి మండలంలో నేటికీ చాలా వరకు గ్రామాలకు రహదారులు లేవు. మండల కేంద్రం నుంచి వెంకటాపురం, సింగారం వరకు, బాటన్న నగర్ నుంచి రాయిగూడెం వరకు, బోడాయికుంట నుంచి అడవిరామవరం, చంద్రాపురం నుంచి కర్నెగూడెం, ముత్తాపురం నుంచి దొంగతోగు వరకు ఆరు కిలోమీటర్ల మేర అధ్వానంగా అటవీ రహదారి ఆ గ్రామాలకు రోడ్డు లేవు. దీంతో గత నాలుగు రోజులకు కురుస్తున్న వర్షాలకు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఇక వర్షాకాలంలో ప్రజల బాధలు వర్ణనాతీతం... రాష్ట్రంలోనే అతి చిన్న పంచాయతీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని దొంగతోగు గ్రామానికి చెందిన ఈసం స్వరూపకు శు క్రవారం పురిటి నొప్పులు రావడంతో 108 కాల్ చేశారు.

2లో..

- గిరిజన గ్రామాల రహదారులకు మోక్షం కలిగేది ఎన్నడో..!
- రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న గిరి బిడ్డలు
- ఓ గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో ప్రసవ కష్టాలు
- ఇప్పటికైనా మా తలరాతలు మార్చండి
- నూతన ప్రభుత్వంపై ప్రజల గంపెడు ఆశలు



## వానాకాలం... కరెంటుతో పదిలం..


చంద్రుగొండ ఏఈ నరసింహారావు

4లో



## ప్రారంభమైన సిపిఐ మూడవ జిల్లా మహాసభలు

- దేశ, రాష్ట్ర రాజకీయాల్లో మార్పు అవసరం
- యువత పార్టీకి వెన్నుదున్నగా ఉండాలి
- పువ్వాడ నాగేశ్వరరావు
- సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల ధ్యేయం
- దేశంలో బిజెపి రాక్షస పాలన సాగిస్తోంది
- కమ్యూనిస్టులంతా ఏక తాటిపైకి రావాలి
- ఆపరేషన్ కగార్ పేరిట నరమేధం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట మండల కేంద్రంలోని శ్రీశ్రీ కళ్యాణ వేదికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సూచికగా అరుణ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సె పువ్వాడ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో మార్పులు తప్పని సరిగా జరగాలని, దేశ ఆర్థిక, సమాజిక పరిస్థితుల్లో గణనీయమైన పురోగతి సాధించాలంటే ప్రస్తుతం బిజిపి పోకడలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

2లో..

# సాయిరాం హాస్పిటల్‌లో క్యాన్సర్ చికిత్స

మొదటి పేజీ తరువాయి

## క్యాన్సర్ అంటే ఏంటి..?

క్యాన్సర్ అంటే ఏమిటి? సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి. అయితే, కొన్ని కారణాల వల్ల, ఆ కణ సమూహాలు ఏర్పడిన అవయవాన్ని మరియు వ్యాపించిన అవయవాన్ని నాశనం చేయడంతో రోగి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది, ఆ స్థితిని క్యాన్సర్ అంటారు. ఈ కణ సమూహాలను 'కణితి'( ట్యూమర్) అని పిలుస్తారు. దేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో మొదటి స్థానం గుండె జబ్బులది కాగా, ఆ తరవాత స్థానం క్యాన్సర్‌దే. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం రెండు కోట్లకు మంది పైగా క్యాన్సర్ బారిన పడుతున్నారు, 97 లక్షలకు మంది పైగా ఈ మహమ్మారి తో చనిపోతున్నారు, ప్రస్తుతం మన భారతదేశంలో 14 లక్షల 50 వేల మంది పైగా కొత్త కేసులు ప్రతి సంవత్సరం నమోదు అవుతున్నాయి ఈ కేసులు 2040 కల్లా 20 లక్షల 8 వేలకు పైగా చేరే అవకాశం ఉంది. ఈ క్యాన్సర్ వ్యాధి పురుషులలో లంగ్స్ మరియు నోటికి క్యాన్సర్ ఎక్కువగా వస్తుంది అదే మహిళల్లో రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ అంతే కాకుండా అండాశయం క్యాన్సర్ ఎక్కువగా మహిళల్లో కనిపిస్తుంది. అయితే, మన దేశంలో క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ఐదు మందిలో ఒక్కరికి, వ్యాధి ముదిరిన తరవాతే ఇది నిర్ధారణ అవుతోంది. దీంతో బతికే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అవగాహన లేక పోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం అవుతోంది.



## క్యాన్సర్ లక్షణాలు ఏమిటి?

క్యాన్సర్ లక్షణాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. అవి మీకు ఏ రకమైన క్యాన్సర్ ఉంది మరియు అది ఎంత ముదిరిందనే దానిపై ఆధారపడి ఉంటుంది.

**సాధారణ క్యాన్సర్ లక్షణాలు వీటిని కలిగి ఉండవచ్చు:**

**నోటి క్యాన్సర్:-** నోటి నుండి మానని రక్తస్రావం అయ్యే పుండ్లు ,మాట్లాడడంలోనూ మరియు మింగడంలో నొప్పి

**రొమ్ము క్యాన్సర్:-** రొమ్ములో నొప్పి లేకుండా వేగంగా వృద్ధి చెందే గడ్డలు మరియు చంకలో గడ్డలు

**ప్రేగు క్యాన్సర్:-** మలములో రక్తం కడుపులో నొప్పి

**ఊపిరితిత్తుల క్యాన్సర్:-** పొడి దగ్గు ఆయాసం తెమడలో రక్తం రావడం

**గర్భాశ యం క్యాన్సర్ : -** స్త్రీపురుష కలయిక సమయంలో నొప్పి, అధిక రక్తస్రావం యోని నుండి దుర్వాసనతో కూడిన తెల్ల బట్ట క్యాన్సర్ ఒక సంక్లిష్టమైన వ్యాధి. వివిధ రకాలు వేర్వేరు లక్షణాలను కలిగిస్తాయి. తెలియకుండానే క్యాన్సర్ సంవత్సరాల తరబడి ఉండే అవకాశం కూడా ఉంది. మరికొన్నిసార్లు, ఇది చాలా త్వరగా తీవ్రమయ్యే స్పష్టమైన లక్షణాలను కలిగిస్తుంది. మీ శరీరంలో రెండు వారాల కంటే ఎక్కువ కాలం పాటు ఏదైనా మార్పు ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే మీకు అందుబాటులో ఉన్న వైద్యుల్ని కలవడం ఉత్తమం

## క్యాన్సర్ చికిత్సలు

ఈ మధ్య కాలంలో క్యాన్సర్‌కి అధునాతన ట్రీట్‌మెంట్ విధానాలైన కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, హార్మోన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ వంటి ఉత్తమ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే సర్జరీ సక్సెస్ రేట్ అనేది ఆ క్యాన్సర్ యొక్క రకం మరియు తీవ్రతను బట్టి ఉంటుంది. అంతేకాకుండా జన్యు పరీక్షలు, రక్త పరీక్షలు, ఇమేజింగ్ పరీక్షలు (సి ఎక్స్ ఆర్ ,యు ఎస్ జి ,సి టి, యం ఆర్ ఐ ,పిఈటి ,సిటి) బయాప్సీలు వంటి క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్లను గుర్తించవచ్చు.

## క్యాన్సర్ నివారణ చర్యలు

**హెల్తీ డైట్ ఫాలో అవ్వండి:** మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు ఆకుకూరలు వంటి పోషకమైన ఆహారాన్ని చేర్చండి. ప్రాసెస్డ్ ఉప్పుతో కూడిన ఆహారాలు ఆరోగ్యానికి మంచిది కాదు. ఆల్కహాల్ తీసుకోవడం పరిమితి: ఆల్కహాల్ తాగడం మానేస్తే లేదా కనీసం తగ్గించుకుంటే కనీసం ఆరు రకాల క్యాన్సర్లను నివారించవచ్చు.

శారీరకంగా చురుకుగా ఉండండి: ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పెద్దప్రేగు, ప్రోస్టేట్, రొమ్ములు మొదలైన వాటి క్యాన్సర్‌ను నివారించడానికి శారీరకంగా చురుకుగా ఉండటం అవసరం. మితమైన లేదా శక్తివంతమైన శారీరక శ్రమ మీ బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. రోజులో కనీసం అరగంట పాటు ఏదో ఒక వ్యాయామం చేయండి రెగ్యులర్ స్క్రీనింగ్ పూర్తి చేయండి: రొమ్ము, పెద్దప్రేగు మరియు గర్భాశయ క్యాన్సర్లకు స్క్రీనింగ్ అందుబాటులో ఉంది. లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు: క్యాన్సర్ సంకేతాలు మరియు లక్షణాల గురించి తెలుసుకోవడం మరియు అలాంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం అవసరం. ప్రారంభ రోగనిర్ధారణ చాలా వరకు నయం అయ్యే అవకాశాలను పెంచుతుంది.

### సాయిరాం హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణులు

### డాక్టర్ వెంకటేష్ పున్న ( సర్జికల్ ఆంకాలజీ జైపూర్)



ఎంబిబిఎస్ సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ లోనూ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఢిల్లీలోనూ మరియు సర్జికల్ క్యాన్సర్ విభాగం జైపూర్ లోని ప్రముఖ రీసెర్చ్ సెంటర్ భగవాన్ మహావీర్ క్యాన్సర్ హాస్పటల్లోనూ మరియు నాలుగు సంవత్సరాలు పాటు హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ లో రోబోటిక్ మరియు లాప్రోస్కోపీ సర్జరీస్ తో అనుభవం కలిగి ఖమ్మం లోని సాయిరాం హాస్పిటల్ లో క్యాన్సర్ పేషెంట్స్ వైద్యం అందించడానికి అందుబాటు లో అత్యధిక ఆధునికమైన కీమోథెరపీ మరియు లాప్రోస్కోపీ క్యాన్సర్ గడ్డలను తొలగించడం తోపాటు క్యాన్సర్ బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వడంతో మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుంది

# ప్రారంభమైన సిపిఐ మూడవ జిల్లా మహాసభలు

మొదటి పేజీ తరువాయి

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు కావస్తుందోని, నాటి స్వతంత్రోధ్యమ నుండి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిన సిపిఐకే ఉందన్నారు. ఈ తరం యువత రాజకీయాల పట్ల అసక్తి కనబరిచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని సూచించారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వామపక్ష భావాజాలంతో ముందుకు సాగాలని, ప్రజాతంత్ర లౌకిక రాజ్యాన్ని స్థాపించాల్సిన అవసరం కమ్యూనిస్టులపై భుజాలపైనే ఉందన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో మార్పు అవసరమని, యువత పార్టీకి వెన్నుదున్నుగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ మనుష్యులంతా ఒక్కటే అని, సమ సమాజ స్థాపన కోరుకునేది కమ్యూనిస్టులు ఒక్కరే అని, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత పరమైన విధానంతో ముందుకు సాగుతుందన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లవుతోందని, రానున్న మరో వందేళ్లలో కూడా ప్రజలతో మమేకమై ఉంటుందన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో పునీతమైన ఎర్రజెండా అజరామరమన్నారు. ప్రజల కోసం, పేదల కోసం కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, కానీ నేడు దేశంలో ఉన్న చాలా పార్టీలు అధికారం కోసం మాత్రమే పుట్టాయన్నారు. సమాజంలో కారుచీకట్లు అలుకున్న వేళ కాంతి రేఖగా ఉండేదే కమ్యూనిస్టు పార్టీనేన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం విశ్వవ్యాపితమనదోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని,సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. దేశంలో కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాలన్నారు. కేంద్రంలోని బిజేపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమారుస్తోందని, గుడుపు పెట్టి 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పటం మనిషస్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని తెలిపారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర నాయకులు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం అనేక చారిత్రక పోరాటాలకు, ప్రజా ఉద్యమాలకు భారత కమ్యూనిస్టు పార్టీ వేదికంగా ఉందని ఈ నేపధ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆ ఉధ్యమాలకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం,సిపిఐ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

# త్రివేణిలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో గత 25 సంవత్సరాలుగా భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా త్రివేణిలో విద్యార్థులు సైనిక వస్త్రధారణలో తమ విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమములో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ .గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సైనికుల ధైర్య సాహసాలు స్ఫూర్తిగా తీసుకొని మాతృభూమి ఋణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరం సన్నద్ధులం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ జి.జగదీష్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ మూర్తి. ఎల్.శ్రీనివాస్ సింగ్, నేతాజి, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన పల్లెలు

మొదటి పేజీ తరువాయి



మరోవైపు జోరు వాన వాగులు వంకలు దాటే పరిస్థితి లేదు ఆ గ్రామానికి రహదారి బురదమయంతో అస్తవ్యస్తంగా ఉండడంతో ఆరు కిలోమీటర్ల దూరంలో నడిమిగూడెం గ్రామ సమీపంలో 108 మార్గ మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో ఆమె బాధ అనుభవిస్తూ చేసేదేం లేక గ్రామంలోనే పురుడు పోసుకుంది.తదనంతరం వైద్య పరీక్షలకు తల్లి బిడ్డలను ట్రాక్టర్లో ఆరు కిలోమీటర్లు ప్రయాణించి 108 వద్దకు తీసుకెళ్లి.. గుండాల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. పాలకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు మారిన ప్రజల రాతలు మారడం లేదు ఉదాహరణగా... మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో పలు మట్టి రోడ్లు బురద మయంగా మారాయి. గ్రామంలోని రహదారి అధ్వానంగా మారి రోడ్డుపై ప్రయాణించేందుకు ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు మట్టి రోడ్లపై నిలువ ఉండి తొలకరి చినుకులకు అంతర్గత రహదారులు చినుకు పడితే చిత్తడిగా మారి దోమలు ఈగలు విజృంభిస్తున్నాయని వర్షాకాలం కావడంతో ప్రజల గుండెల్లో భయం పెట్టుకొని బతకాల్సిన సమయం వచ్చిందని ప్రజలు అంటున్నారు. రాత్రివేళ ఆ రహదారి వెంట నడవాలంటే ప్రాణాలు అరచేతులో పెట్టుకొని రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అధికారులు స్పందించి సిసి రోడ్డు వేయించాలని, పలు గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 27, జూలై, 2025

# పెండింగ్ స్కాలర్షిప్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**ప్రైవేట్ స్కూల్లో అధిక ఫీజులు అరికట్టాలి**

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఫీజు రాయితీ కల్పించాలి**

**మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ డిమాండ్**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణ పరిధిలో గల అయ్యప్ప కాలనీలో మాల మ హనాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి ఫౌల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన స్కాలర్ షిప్పులు విడుదల చేయకుండా పేద విద్యార్థులను రేవంత్ రెడ్డి సర్కార్ ఇబ్బందుల గురిచేస్తుందని కనుక వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీలో ఉన్న దళితులు చాలా దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, ప్రభుత్వం సహాయం అందకపోతే పేదవాడు చదువుకు దూరమయ్యే పరిస్థితులలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులకు విడుదల చేయవలసిన వేతనాలు విడుదల చేయకుండా ప్రభుత్వము పెద విద్యార్థుల జీవితంతో వాడుకుంటుందన్నారు. ప్రభుత్వము ఏర్పడి రెండు సంవత్సరములు అయినా నేటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం పట్ల విద్యపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉన్నదో అర్థమవుతుందన్నారు.కెసిఆర్ పాలన వద్దని, కాంగ్రెస్ పాలన తీసుకువస్తే విద్యార్థుల పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వ పాలన తీరుపై ఆయన ధ్వజమెత్తారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ప్రభుత్వము వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్యాము ,నాని ,తేగల రాజు , సాత్విక్ నాని ,దసింబాబు,శాంతిరాజు, బర్ల రామకృష్ణ శ్రీశాంత్ దేగల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటీకి అంకంపాలెం విద్యార్థిని ఎంపిక

**హర్షం వ్యక్తం చేసిన ప్రధాన ఉపాధ్యాయురాలు శారద**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఇ. కావ్య పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి బాసరలోని ఐఐటీకి ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారద హర్షం వ్యక్తం చేసి శాలువాతో ఘనంగా సన్మానించి విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి క్రమశిక్షణతో చదివిన విద్యార్థినీలు మంచి ఫలితాలను సాధిస్తారని అనడానికి బాసర ఐఐటి కి ఎంపికైన కావ్య నిదర్శనమని అని విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టిన కావ్య ను ప్రతి ఒక్క విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థినీ విద్యార్థులు ముందుగానే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ దిశలోనే విద్యార్థిని కావ్య ఐఐటీలో కూడా మంచి ప్రతిభను కనబరిచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇల్లెందు ప్రైవేటు పాఠశాలలు




**నాణ్యమైన విద్యా బోధనే మా లక్ష్యం**

**జనరల్ బాడీ సమావేశంలో పలు పాఠశాలల యజమానులు**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** కార్పొరేట్ పాఠశాలల కు దీటుగా ఇల్లందు డివిజన్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు పేర్కొన్నాయి. స్థానిక 14వ నెంబర్ బస్తీలోని మార్గదర్శిని హైస్కూల్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలనే కోరిక ఉన్న పేద తల్లి తండ్రులకు అందుబాటు ఫీజులతో, నగరాల్లోని కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఇల్లెందు డివిజన్ లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ఆ సంఘం నాయకులు తెలిపారు. ట్రస్మా అనుబంధ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇల్లెందు డివిజన్ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు జవహర్ హైస్కూల్ వెంకటస్వామి అధ్యక్షతన ఘనంగా జరిగింది. శుక్రవారం రాత్రి స్థానిక 14 నెంబర్ బస్తీ లోని మార్గదర్శిని హైస్కూల్ లో జరిగిన సమావేశంలో అనేక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థల వ్యాపార ప్రకటనల ముందు తమ లాంటి బడ్జెట్ పాఠశాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం, పౌర సమాజం కార్పొరేట్ విద్యా సంస్థలతో బడ్జెట్ పాఠశాలలను పోల్చి చూడవద్దని కోరారు. తాము జీవనోపాధి పొందుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ సంపూర్ణ అక్షరాస్యత కోసం తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా జిల్లా నాయకులు సరస్వతి హైస్కూల్ నామా సుధాకర్, మాంటిస్సోరి హైస్కూల్ డాక్టర్ సుధాకర్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్స్ యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, ప్రియదర్శిని మహేందర్, మాస్టర్ మైండ్ హైస్కూల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాం చందర్, ఎం ఆర్ జి నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ ఒంగూరి శ్రీను, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ, కొమరారం గ్రీన్ హుడ్ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్, జవహర్ హైస్కూల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జారె..**



**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) –** అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం గండుగులపల్లి గ్రామంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖ లకు సంబంధించిన అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు.లోతట్టు మరియు ఇతర ప్రాంతాలలో ఎస్డిఆర్ ఎఫ్,యన్ డిఆర్ఎఫ్ సహాయక చర్యల బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు.వర్షం కారణంగా సమస్యలు ఉన్న ప్రాంతాలలో ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

# టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7, 8, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నారు.ఈ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు రూ 10వేలు ఆర్థిక సహాయం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన బన్నీ అనే యువకుడు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్ లు శనివారం స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతోపాటు పరామర్శించారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ బుడే పార్టీ కార్యకర్తల ద్వారా సేకరించిన రూ 10 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. కుటుంబం ధైర్యం కోల్పోకుండా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో బలుసు గోపి,మద్దెల పుల్లారావు, ఆడమెల్లి సుబ్బారావు, కొల్లి శేఖర్, లంక గాంధీ, విజయ్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

# వానాకాలం... కరెంటుతో పదిలం..

- ఈ సీజన్లో విద్యుత్ ప్రమాదాలు అధికం
- నిర్లక్ష్యం చేస్తే అంతే సంగతులు
- అవగాహన లేకుండా సొంత మరమ్మతులు వద్దు
- నాణ్యమైన పరికరాలు వాడితేనే మేలు
- సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వండి
- చంద్రుగొండ ఏఈ నరసింహారావు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** అసలే వర్షాకాలం...బయట నిత్యం విద్యుత్ ప్రమాదాలు పొంచి ఉంటాయి. గాలివానకు స్తంభాలు పడిపోయి విద్యుత్ తీగలు తెగబడి...ఇలా ఎక్కడ ఎలాంటి ముప్పు పోం0చి ఉంటుందో తెలియని పరిస్థితి ఉంటుంది.ఈ నేపథ్యంలో రైతులు ప్రజలు కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే వాటి భారీ నుంచి తప్పించుకోవచ్చని చంద్రుగొండ ఏఈ ఎంఎల్ నరసింహారావు సూచిస్తున్నారు.నీరు విద్యుత్ ను పుట్టిస్తుంది.అదే నీరు శత్రువుగా మారి ప్రాణాలు తీస్తుంది. వానాకాలం అంటే అంతట తడి ఉంటుంది.చిత్తడి తీగలు స్విచ్ లు, విద్యుత్ మోటర్లు ఇతరత్రా ఉపకరాలు వాడే వారు పారా హుషార్ విద్యుత్ పరికరాలను శ్రద్ధగా వినియోగించండి. విద్యుత్ ఘాతం షార్ట్ సర్క్యూట్లను నివారించండి. మన్నికైన ఎలక్ట్రికల్ వస్తువులను వాడితే వానకాలంలో స్తంభవించే పలు ప్రమాదాలు నివారించవచ్చు.

### ఇండ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

విద్యుత్తు లేకుండా క్షణం గడవదు. వెలుగులు నింపే బల్బులు,వినోదం పంచే టీవీలు, వంటింట్లో మిక్సర్, గ్రైండర్లు,రిఫ్రిజిరేటర్ ఇలా ఒకటేమిటి అన్నిటికీ కరెంటు కావాలి.ప్రభుత్వం ప్రవేట్ కార్యాలయాలు వ్యాపార సంస్థలు సైతం అది లేకుంటే సంభవించి పోతాయి.మనం నిత్యం విద్యుత్ పై ఆధారపడి జీవిస్తున్నాం.కాబట్టి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇంటి వద్ద బట్టలు ఆరేసేటప్పుడు విద్యుత్ వైరకు దగ్గర లేకుండా చూసుకోవాలి. ప్రతి ఇంటికి ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలి చేతులు తడిగా ఉన్నప్పుడు విద్యుత్ సరఫరా పరికరాలు స్విచ్ లను తాకకూడదు పాడైన ప్లగ్గులు,బల్బులు హోల్డర్లను వినియోగించవద్ద. మహిళలు వాషింగ్ మెషిన్, గ్రైండర్, మిక్సులు వాడే సమయంలో నీటి తడి లేకుండా జాగ్రత్త పాటించాలి .కర్రలతో విద్యుత్ తీగలు అమర్చిన చోటికి వెళ్ళకూడదు. విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ తీగలు కిందకు వాలిన సమయంలో సిబ్బందికి సమాచారం ఇచ్చి సరి చేసుకోవాలి.

### అన్నదాతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చాలామంది రైతులు కరెంటు సమస్యలు వస్తే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఏమవుతుందిలే అన్న ధోరణిలో సొంతంగా మరమ్మత్తులు చేస్తూ ఉంటారు.అది సరికాదు మోటారు సామర్థ్యానికి సరిపడా నాణ్యత గల తీగలను వాడాలి వ్యవసాయ పంపు సెట్లకు తప్పనిసరిగా ఎర్తింగ్ చేయాలి పంపుసెట్లకు సంబంధించిన తీగలను నేలమీద ఉంచకూడదు.తడి దుస్తులతో పంపు చెట్లను ఆన్ చేయరాదు సంబంధిత మెకానిక్ లేదా విద్యుత్ అధికారులను వెంటనే సంప్రదించాలి.పంప్ సేటకు సరైన ఫీజులను అమర్చాలి పాడైన కటౌట్లను వెంటనే మార్చాలి లేదా కొత్తగా వేయించాలి కరెంట్ స్టార్టర్కు కచ్చితంగా తలుపులు అమర్చుకోవాలి. మోటార్లపై మందపాటి ప్లాస్టిక్ కవర్ నుకప్పి ఉంచాలి. లేదంటే వర్షానికి తడిసి ఒక ఫేస్ తీయగా కాలితే మోటర్ మొత్తానికి విద్యుత్ సరఫరా అవుతుంది.దానిని తాకగానే షాక్ కొడుతుంది.

### ఆన్లో ఉంటే షార్ట్ సర్క్యూటే..

వర్షంతో పాటు ఉరుములు, పిడుగులు రావడం సహజం ఇలాంటి సమయంలో టీవీలు కంప్యూటర్లు ఆఫ్ చేయడం మంచిది పిడుగులు పడినప్పుడు టీవీలు కంప్యూటర్లు హాల్లో ఉంటే షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయే ప్రమాదం ఉన్నది

### కరెంట్తో జాగ్రత్తగా ఉండాలి - ఏఈ నరసింహారావు

వాన కాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఏదైనా సమస్య ఉంటే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి సొంతంగా పరమతులు చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు పొలంలోని కరెంట్ మోటర్లు ఇండ్లలోనే నాణ్యమైన తీగలు స్విచ్లను వాడాలి కరెంట్ ప్రమాదాలు నివారణకు ఇప్పటికే జాగ్రత్తలు తీసుకుంటున్నాం పల్లెల్లో పట్నాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా ముక్కు సర్జరీ

- ఊపిరాడక ఇబ్బంది పడ్డ రోగికి పెరిగిన ముక్కు కండరాల తొలగింపు
- ఈఎన్టీ వైద్యసేవలను ప్రజలు వినియోగించుకోవాలి
- సూపరింటెండెంట్ హర్షవర్ధన్





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు ప్రభుత్వాసుపత్రిలో ఊపిరాడక ఇబ్బంది పడుతున్న పేషంట్ కు శనివారం ముక్కుసర్జరీ విజయవంతంగా చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే రైటర్ బస్తి ఏరియాకి చెందిన ఖ్యాతి అనే అమ్మాయి ముక్కులో ఊపిరి ఆడక ఇబ్బంది పడుతూ ప్రభుత్వాసుపత్రిలో చేరగా ఈఎన్టీ డాక్టర్ రవితేజస్వి ఆధ్వర్యంలో సర్జరీ విజయవంతంగా చేయడం జరిగిందని ఇల్లందు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ తెలియజేశారు. వంకరపోయిన ముక్కుదూలము సరిచేసి పెరిగిన కండలు తొలగించడం జరిగిందనీ, ఈసర్జరీ కోసం పేషంట్ తల్లిదండ్రులు ఖమ్మంలో ఈఎన్టి డాక్టర్ ని సంప్రదించగా సర్జరీకి రూ 40వేలు ఖర్చు అవుతుందని పరీక్షలు చేసి చెప్పారన్నారు. కానీ మన ఇల్లందు ఏరియా హాస్పిటల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అందించిన చేయూతతో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు సహాయ సహకారాలతో అత్యంత క్లిష్టతరమైన, ఖర్చుతోకూడిన ఈఎన్టి సర్జరీలు ఇల్లందు గవర్నమెంట్ హాస్పటల్లో ఒక్కరూపాయి ఖర్చులేకుండా ఆరోగ్యశ్రీ పద్ధతిలో జరుగుతున్నాయనీ తెలిపారు. ఇల్లందు ప్రాంత ప్రజలందరూ ఈఎన్టీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ క్లిష్టతరమైన సర్జరీని విజయవంతంగా చేసిన డాక్టర్ రవితేజస్వి, నర్సింగ్ సూపరింటెండెంట్ ఫర్జానా, హెడ్ నర్స్ భారతి, నర్సింగ్ ఆఫీసర్ లలితలను పాల్గొని సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, జిల్లావైద్యాధికారులు అభినందించారు.

## ఆయన ఇల్లు నాణేల మ్యూజియం

### చరిత్రను నాణేల రూపంలో పరిచయం చేస్తున్న మానాల వెంకటేశ్వర్లు







**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** పాత చారిత్రక నాణేలను భద్రపరిచే అభిరుచిని స్ఫూర్తిగా మలుచుకున్న మానాల వెంకన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ మారుమూల గిరిజన ప్రాంతం గుండాల మండలంకు చెందినవారు. కిరాణ షాప్ నిర్వహిస్తూ గత 40సంవత్సరాలుగా పురాతన నాణేల సేకరణకు తనజీవితం అంకితమిచ్చారు. స్వాతంత్ర్యం రాకముందటి కాలానికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటిష్ పాలన, నిజాం పరిపాలన, రాజుల కాలంనాటి నాణేలు అణా అంతకన్నా చిన్నవి 22నాణేలు అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత 1పైసా, 2 పైసాలు, 3 పైసలు, 4 పైసలు, 5 పైసలు,10 పైసలు, 20 పైసలు, 25 పైసలు, 50 పైసలు, రూ 1, రూ 2,రూ 5,రూ10, రూ 20,రూ 50,రూ వందనోట్లు ఉన్నాయి. భారత ప్రభుత్వం విడుదల చేసిన రిపబ్లిక్ ఇండియా నాణేలు ఇప్పటికీ ఆయన దగ్గర సురక్షితంగా భద్రపరచబడ్డాయి. తన షాప్కు వచ్చే కస్టమర్ల నుంచి పాత నాణేలను సేకరించడం ద్వారా ఈఅరుదైన నాణేల సంగ్రహాన్ని విస్తరిస్తున్న వెంకన్న, చరిత్రపై అవగాహన లేకుండా పెరుగుతున్న నేటితరానికి ఒక సంపదగా ఈసమాచారం అందించాలని భావిస్తున్నారు. డిజిటల్ లావాదేవీల ఆధిపత్యంలో నాణేల వాడకం తగ్గుతున్న నేపథ్యంలో తాను సేకరించిన నాణేల ద్వారా విద్యార్థులకు చరిత్రపై అవగాహన కల్పించాలని సంకల్పించుకున్నారు. త్వరలో తనప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణేల పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మానాల వెంకన్న తెలిపారు.భవిష్యత్ తరాలకు మన భారతదేశ చరిత్రను తెలియజేయాలన్న చిరుకోరికే నా నాణేల సేకరణ అభిరుచి వెనుక నన్ను నడిపిస్తున్న శక్తి అని మానాల వెంకన్న పేర్కొన్నారు.చరిత్రపై ప్రేమ, నాణేలపై మక్కువ కలిగినవారు తప్పక సందర్శించవలసిన ఓ ప్రత్యేకత ఆయన ఇల్లు. చరిత్ర కలిగిన నాణాలను భద్రపరిచి నేటితరానికి తెలియజేయాలనే ఆయన సంకల్పాన్ని ఇల్లందు, గుండాల ప్రాంతవాసులు అభినందిస్తున్నారు.

## అధికారులు స్పందించకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాం..

### తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలి...

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్...





**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)–** స్థానిక సమస్యలపై అధికారులు స్పందించకపోతే సిపిఎం పార్టీగా ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని, తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ బజార్, అంబా సత్రం ఏరియాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అహోబిలం మఠం వెనుక కరకట్టకు ఆనుకొని ఉన్న చెరువు పూర్తిగా నిండిపోయి దాని బ్యాక్ వాటర్ తో చుట్టూ ఉన్న సుమారు 150 కుటుంబాలు ముంపు గురయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. చెరువు నీరు బయటకు వెళ్లే డ్రైను పూడిక తీయకపోవడంతో ఈ ప్రమాదం ఏర్పడిందని తక్షణమే డ్రైను పూడిక తీయించాలని చుట్టూ ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు.గతంలో ఇదే ప్రాంతంలో చెరువు నీరు బయటకు పోకుండా ఇండ్లు ముంపు గురయ్యే పరిస్థితిలో ఆనాటి ఎమ్మెల్యే అమరజీవి సున్నం రాజయ్య నాటి సబ్ కలెక్టర్ భవేష్ మిశ్రా ఇతర అధికారులతో మాట్లాడి మణుగూరు సింగరేణి నుండి మోటార్లు తెప్పించి చెరువు నీటిని మొత్తం బయటకు తోడించారని,ఆ ప్రాంతం ముంపు గురికాకుండా కాపాడారని గుర్తు చేశారు. నేడు ఉన్న పరిస్థితిపై స్థానికులు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించటం లేదని సిపిఎం నాయకుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు . ఒకపక్క వర్షాలు, మరోపక్క గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి చెరువులోని నీటిని బయటకు పంపించే విధంగా పూడికలు తీయించి, ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవరావు, ధనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, పార్టీ సభ్యులు హైమావతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# ఆగస్టు 7న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా సమావేశం

**-మారెమ్మ తల్లి దేవాలయం వద్దగల జస్వంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు**
**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల సభ్యులు హాజరై విజయవంతం చేయాలి, -సీజనల్ వ్యాధులపై ఆర్ఎంపీలకు శిక్షణ ,-ఆర్ఎంపీలపై ఐఎంసీ దాడులను ఆపేంతవరకు ఉద్యమం , -గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఆగస్టు ఏడో తేదీన ఖమ్మం రూరల్ మండల రెడ్డిపల్లి గ్రామంలోని మారెమ్మ తల్లి దేవాలయం వద్ద గల జస్వంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల బాధ్యులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారావు వెంకటాచారితో కలిసి ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీలు ఎండనకా పగల నకా మారుమూల గూడాలు తండాలు,గ్రామాలలో ఉండి పేద ప్రజలకు



ప్రాథమిక వైద్యం అందించి జీవిస్తున్న ఆర్ఎంపీలను వైద్యం చేయకుండా అడ్డుకొని నకిలీ వైద్యులని ముద్ర వేసి కేసులు నమోదు చేయటం వెంటనే మానుకోవాలని ఐ ఎం సి డాక్టర్లకు సూచించారు.
ప్రతిరోజు రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో ఇలానే ఐ ఎం సి డాక్టర్ల ఆధ్వర్యంలో దాడులు చేసి ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ వర్షాకాల సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధులపై ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యులు సద్వినియోగం చేసుకొని ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## తోర్లపాడులో ఆక్రమణకు గురైన ఎస్సీ కాలనీ భూమిని సర్వే చేయాలి

**- మండల తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు**

**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర మండలం తొండలగోపవరం గ్రామపంచాయతీ శివారు గ్రామమైన తొర్లపాడు ఎస్సీ కాలనీకి సంబంధించిన భూమి సర్వే నెం. 17 ప్రభుత్వ పట్టా భూమి ఆక్రమణకు గురైంది అక్రమణదారులు ఆక్రమించిన భూమిలో వ్యవసాయం చేస్తున్నారని ఇట్టి ఎస్సీ కాలనీ భూమి సర్వే చేసి ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చుట్టూ బోర్డర్ ఏర్పాటు చేయాలని ఇట్టి భూమిలో కమ్యూనిటీ హాల్,లైబ్రరీ ఇతర అవసరాల ఏర్పాటుకు కేటాయించాలని ప్రజల కోరుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దాల ప్రభాకర్, అమరయ్య,లాలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ వికాసానికి చదివే మార్గం

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

మానవ వికాసానికి చదువే మార్గమని ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సుమధుర కన్స్ట్రక్షన్ సంస్థ అధినేత, పాఠశాల పూర్వ విద్యార్థి గుండా మధుసూదన్ పేర్కొన్నారు . శనివారం ఏన్కూరు గురుకుల పాఠశాల 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థులతో మధుసూదన్ కొద్దిసేపు ముచ్చటించి ప్రేరణ కలిగించారు. 600 కోట్లు ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లిస్తూ, 6వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఈ స్థాయికి ఎదగటం ఈ పాఠశాల గొప్పతనమే నని కీర్తించారు. ప్రతి ఒక్కరు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని నిరంతరం కృషి, పట్టుదల, ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని కోరారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, ఏటీపీ వేమురాజు పూర్వ విద్యార్థులు సింగరేణి సంస్థ ఇంజనీర్ సాయి, హెచ్ఎం కృష్ణారావు, మువ్వా రవిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయుటకు సంయుక్తమవుతున్న

**:-వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ**

**వైరా సూర్య మేజర్ న్యూస్::**

వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మండల పార్టీ అధ్యక్షులు కిలారు సురేందర్ అధ్యక్షతన సమావేశం లో జూలూరుపాడు ఏనుకూరు వైరా మరియు వంగర్ల మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం మరియు రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాపా కృష్ణమోహన్రావు వైరా నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతి, ఏన్కూరు మండలం నాయకులు జూలూరుపాడు మండల నాయకులు హాజరైన సమావేశం వైరా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సురేంద్ర అధ్యక్షతన వైరా పట్టణ మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ గ్రామ శాఖ అభిప్రాయాలను తుది నిర్ణయం ప్రతి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ తరఫున ప్రజాప్రతినిధులను రావాలని మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే గెలవాలని దీనికి ప్రతి కార్యకర్తలు సంయుక్తంగా కదిలి రావాలని కోరారు దీనికి అన్ని మండలాల కార్యకర్తలు నాయకులు ఏకగ్రీవంగా అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలోని ఏన్కూరు మాజీ ఎంపీపీ ఆరేళ్ల వరలక్ష్మి, రామయ్య ,అప్పారావు, జూలూరుపాడు మండల అధ్యక్షులు కాటంరాజు, ఏన్కూరు మండల అధ్యక్షులు జనార్దన్, వైరాపట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి గుండ్ల నాగేశ్వరావు పట్టణ ఉపాధ్యక్షులు రమ్య అర్జున్ రావు మండల కార్యదర్శి గాలి రామకృష్ణ, పర్సా రామకృష్ణ వైరా పట్టణ మాజీ అధ్యక్షులు ప్రతీపు మొత్కూరి వెంకటేశ్వరావు, మండలపు మధుసూదన్ రావు, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొనడం జరిగినది

## టియుడబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నర్వనేని

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా -నర్వనేని వెంకట్రావు ఎన్నికయ్యారు. నర్వనేని ఎంపికను రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. విరాహత్ అలీ, కె. రాంనారాయణ లు ప్రకటించారు. జర్నలిస్టు జీవిత ప్రారంభం నుండి వెంకట్రావు అప్పటి ఏపీయుడబ్ల్యూజె నుంచి -ఇప్పటి టియుడబ్ల్యూజె (ఐజెయు) వరకు యూనియన్లో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేసిన వెంకట్రావు ఆ తర్వాత అవశేష ఖమ్మం జిల్లాకు అధ్యక్షులుగా పనిచేశారు. ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకునిగా పని చేసిన నర్వనేని ని రాష్ట్ర కౌన్సిల్కు ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు. ఈసందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ యూనియన్ పురోభివృద్ధి కోసం, జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## భూవివాదం.. తీస్తుంది ప్రాణం

**- చిన్న సమస్య...అవుతుంది పెద్ద రగడ**
**-భూ వివాదంలో గాయపడిన వ్యక్తి మృతి**
**-ముద్దాయిని కోర్టుకు హాజరు పరిచిన సి.ఐ. సాగర్**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**
ప్రశాంతంగా ఉన్న పల్లెలో భూ సమస్యలు హత్యలకు దారితీస్తున్నాయి .అన్యోన్యంగా ఉండే బంధువుల మధ్య భూ వివాదాలు కక్షలను పెంచి ప్రాణాలు పోయే వరకు దారి తీస్తున్నాయి.గెట్లు,భూపంపకాలు వంటి సమస్యలు పరిష్కారంలో ఇరు వర్గాల వారు పంతాలకు పోవడంతో సమస్య పెద్దదిగా చేసుకుంటున్నారు.నోటి మాటలతో సరిపెట్టుకో వాల్సిన విషయాలను చంపుకునే దాకా తీసుకెళ్తున్నారు.ఊళ్లో పంచాయతీల ద్వారా పరిష్కరించుకునే సమస్యలు కూడా ఊచలు లెక్కపెట్టే దాకా వెళ్తున్నాయి. ఇటువంటి సంఘటన మండల పరిధిలోని అన్నారు గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర శివ,శెట్టి లక్ష్మీనారాయణకు మధ్య తలెత్తిన భూ సమస్య చివరికి ఒకరు ప్రాణాలు కోల్పోగా మరొకరు ఊచలు లెక్క పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 19వ తేదీన సుంకర శివ,శెట్టి లక్ష్మీనారాయణకు మధ్య సరిహద్దు జాగా విషయంలో జరిగిన వివాదంలో సుంకర శివ,శెట్టి లక్ష్మీనారాయణ తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలైన లక్ష్మీనారాయణను ఖమ్మంలోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించారని, చికిత్స పొందుతూ లక్ష్మీనారాయణ ఈనెల 23న మరణించాడని తెలిపారు.ఈ కేసులో ముద్దాయి అయినా సుంకర శివ మల్లారం క్రాస్ రోడ్ వద్ద సంచరిస్తుండగా శనివారం వైరా సీ.ఐ ఎన్.సాగర్ అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలియజేశారు.

## టిన్నర్ ఆయిల్ దొంగతనం

**- చోరీకి పాల్పడుతున్న రాజస్థానీయులను పట్టుకున్న పోలీసులు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**
ఆగి ఉన్న లారీల నుంచి టిన్నర్ ఆయిల్ దొంగతనం చేస్తున్న నిందితులను పట్టుకున్న ఘటన తల్లాడలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న పంజాబీ దాబాలో పనిచేస్తున్న రాజస్థానీయులైన సుమీర్ సింగ్,సత్యనారాయనన్, మనోజ్ కుమార్ శర్మ అనే నిందితులు జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీల నుంచి టిన్నర్ ఆయిల్ ను దొంగిలించి హైదరాబాద్లో అమ్ముతున్నారని తెలుసుకున్న పోలీసులు నిఘా ఏర్పాటు చేసి పట్టుకునామని,వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.

**దొంగల మాటున ఉన్న మామూళ్ల మాటేమిటీ?**
గత కొద్దికాలంగా మండలంలోని ఓ శాఖకు సంబంధించిన సిబ్బందికి నెలవారి మామూలు అందటం వల్లనే జాతీయ రహదారి పక్కన దర్జాగా టిన్నర్ ఆయిల్ దొంగతనం యదేచ్ఛగా సాగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల పరిధిలో ఇదే జాతీయ రహదారి వెంట తల్లాడ నుండి మిట్టపల్లి వరకు ఉన్న దాబాలు,కొన్ని హోటళ్ల వద్ద ఆగి ఉన్న లారీలలో డీజిల్ దొంగతనాలు కూడా విచ్చలవిడిగా జరుగుతున్నాయని, ఈ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల వద్ద నుంచి కొంతమందికి మామూళ్లు అంతుతాయని,ఈ దోపిడీలు ఆగాలంటే మామూళ్ల మత్తులో దొంగలకు అండగా నిలుస్తున్న వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## 100 రోజుల కార్యాచరణలో మొక్కల పంపిణీ

**-మధిర మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో 17,18 వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమం**

**మధిర సూర్య మేజర్ న్యూస్**

100 రోజులు కార్యాచరణ ప్రణాళికలో పట్టణాభివృద్ధి, వనమహోత్సవంలో భాగ ముగా శనివారం మధిర మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి 17 మరియు 18 వార్డులలో మొక్కల పంపిణీ కార్యక్రమము చేపట్టారు ఈ కార్యక్రమములో మున్సిపల్ అధికారులు మెప్మా ఆర్పీలు, స్వయం సహాయక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో మై భారత్

## .ఖమ్మం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

మై భారత్ ఖమ్మం విభాగం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ను ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీరజవాన్లకు నివాళులు అర్పిస్తూ విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొని దేశభక్తిని చాటిచెప్పారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ తాడేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ శనివారం రోజు మనం కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటూ, దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మన వీర సైనికులను గర్వంతో స్మరించుకుంటున్నాం. వారి ధైర్యం, సమర్పణ మనకెన్నటికీ ఆదర్శంగా నిలుస్తుందని , 1999లో మన సైనికులు చూపిన సాహసానికి, ధైర్యానికి, త్యాగానికి దేశం ఎప్పటికీ ఋణపడి ఉంటుందని, కొండలపై కఠినమైన వాతావరణంలో శత్రువులను వెనక్కి తిప్పి మన భూమిని రక్షించిన వీరజవాన్లకు ఈరోజు మనం గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నామని, మన దేశ భద్రత కోసం సేవలందిస్తున్న ప్రతి సైనికుడికి, వారి కుటుంబ సభ్యులకు వందనాలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ "కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు చూపిన ధైర్యం, తెగువ దేశ ప్రజలందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. యువతలో దేశభక్తిని, జవాన్ల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు, వారి త్యాగాల ద్వారా మనం ఒక గొప్ప బోధన పొందాలని , దేశ సేవ అనేది కేవలం ఆయుధాలతోనే కాదు, జ్ఞానంతో కూడా చేయవచ్చని, మీ విద్యా ప్రయాణంలో మీరు అభ్యసించే ప్రతి విషయాన్ని దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా మార్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మై భారత్ ఖమ్మం సర్వీస్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కాదారి ఉషా మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల గారి ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో ప్రియదర్శిని కళాశాల ఆవరణలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు, అవగాహన, కార్గిల్ దివస్ గురించి వీడియో ప్రదర్శన, మొక్కలు నాటడం, ర్యాలీ నిర్వహించడం వంటి కార్యక్రమాలను జరపడం జరిగిందని, అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగిందని, వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థినులకు బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మన దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి మన గౌరవాంజలిని అర్పించడం ఒక గొప్ప బాధ్యతని, వీర జవాన్ల ధైర్యం, త్యాగం, దేశభక్తి మనందరికీ స్ఫూర్తిదాయకమని, వారి త్యాగాలు మనకు ఒక మహత్తరమైన సందేశాన్ని అందిస్తున్నాయి జీవితంలో క్రమశిక్షణ, ధైర్యం, సేవాభావం ఎంత ముఖ్యమైనవో ఈ విలువలు విద్యార్థి దశలోనే అలవర్చుకుంటే, మీరు ఒక మంచి పౌరుడిగా దేశాభివృద్ధికి తోడ్పడగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివరామకృష్ణ ఉప్పల, ఎన్ఎస్ఎస్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ అంజుమ్, వైవిరాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఫైనాన్సర్... పైశాచకం

### -అక్రమంగా మామిడి చెట్లు నరికించిన వైనం
### -అడ్డుపడినందుకు.. ఎదురుదాడి
### -న్యాయం చేయండంటూ వేడుకుంటున్న బాధితులు





కల్లూరు జూలై 26(సూర్య న్యూస్):

అవసరానికి అప్పు తీసుకున్నందుకు వడ్డీ వ్యాపారి నా కొంప ముంచాడని నా భూమిని తమ భార్య భర్తల పేరుతో పట్టా పాసు పుస్తకం చేయించుకోవడమే కాకుండా మమ్మల్ని మానసిక మనోవేదనకు గురి చేస్తున్నాడని ఫైనాన్సర్ పైశాచికానికి బలైన దంపతుల ఉదాంతం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీకి చెందిన మానాల రవికుమార్, యశోద కళ్యాణి దంపతులు తమ అవసరాల నిమిత్తం చంద్రుపట్ల శివారులోని తమ భూమిని సర్వేనెంబర్ 87/ఉ/అ/ఆ లో 13 కుంటలను 3 లక్షల 50 వేలకి తాము ఎప్పుడైతే తిరిగి డబ్బులు చెల్లిస్తామో అప్పుడు తమ భూమిని తిరిగి ఇవ్వవలసిందిగా పెద్దల సమక్షంలో ఒప్పందం ప్రకారం సేల్ అగ్రిమెంట్ చేసుకొని ఫైనాన్సర్ తోకచిచ్చు ఆంజనేయరాజు వద్ద డబ్బులు తీసుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తన భార్య తోకచిచ్చు శశిరేఖకు భూమిని అమ్మినట్లుగా 2014 లో సేల్ రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు. 2021లో ఆర్థిక వెసులుబాటు కుదరడంతో డబ్బులను చెల్లిస్తామని తోకచిచ్చు ఆంజనేయరాజు వద్దకు వెళ్లగా నేను ఇచ్చిన పైసలకి మీ భూమికి సరిపోతుందని ఆ భూమి నాకే సొంతమని బెదిరిస్తూ పలుమార్లు బూతులు తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. గతంలో అనేకమార్లు పెద్దల సమక్షంలో మాట్లాడించిన వినకపోగా మరల శనివారం మధ్యాహ్నం సమయంలో అక్రమంగా మామిడి తోటలోకి వెళ్లి మామిడి చెట్లను నరికించాడని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను నరికిస్తున్నాడని విషయం తెలుసుకొని సదరు తోట వద్దకు వచ్చి అడుగగా తమపై ఎదురుదాడికి పాల్పడ్డాడని తెలిపారు. అన్యాయంగా ఆక్రమించుకున్న భూమిని తమకు ఇప్పించి తగిన న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# ఫుల్ వీల్స్‌తో రోడ్డు ఎక్కితే సీజ్....




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఫుల్ వీల్స్ తో ట్రాక్టర్లు ఆర్ అండ్ బి రోడ్డు ఎక్కితే వాహనాన్ని సీజ్ చేసి యజమానులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బి అధికా రులు, పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో ఆర్ ఆర్ అండ్ బి ఎఈ శనివారం బల్లి మండలం కారాయి గూడెం నుండి కొండ్రుపాడు గ్రామాల ఆర్ అండ్ బి రోడ్డుపై ఫుల్ వీల్స్ తో వెళ్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు. కొండ్రుపాడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ జజ్జూరపు వెంకటేశ్వరరావుపై ఆర్ అండ్ బి ఏ ఈ ఫిర్యాదు చేయడంతో వి ఎం బంజర్ ఎస్ ఐ కె వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# షి రాక్స్ షాపును ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఐ కే పి ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో షి రాక్స్ షాపును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ ఓ, ఏ పి ఎం, ఐ కే పి, సీ సి సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# వైరా ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఎన్నిక

### -ఆసరా లేని నిరుపేద కుటుంబాలకుఅండగా ఉంటాం

వైరాసూర్యమేజర్ న్యూస్::



వైరా మున్సిపాలిటీ నాలుగో వార్డ్ పరిధిలోని "హజ్రత్ అలీ ఇబ్నె తాలిబ్" మసీదు లో శనివారం వైరా ముస్లిం వెల్ఫేర్ కమిటీని ముస్లిం మత పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా షేక్. కౌసర్,ఉపాధ్యక్షునిగా ఎండి. యాదుల్ ఖురేషి, షేక్ బాబు,(రాయల్ పాన్) కార్యదర్శిగా ఎండి. అన్వర్, జాయింట్ సెక్రటరీగా షేక్. బాబు జానీ, కోశాధికారిగా షేక్ రంజాన్, జాయింట్ కోశాధికారిగా షేక్ గౌస్ లతో పాటు మరో 18 మంది సభ్యులను కమిటీ మెంబర్లుగా ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన షేక్.కౌసర్.మాట్లాడుతూ వైరాలోని "ఆసరా" లేని నిరుపేద ముస్లిం సోదరులకు కమిటీ తరపున అండగా ఉండడమే కాకుండా ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని, అసంపూర్తిగా మిగిలి ఉన్న షాదిఖాన నిర్మాణం, ఈద్గా స్థలం సమస్యలను, ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వెల్ఫేర్ కమిటీకి ప్రతి ఒక్క ముస్లింలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ వలిజాన్, షేక్ మీరా, ఎండి. ఫిరోజ్, షేక్. రెహమాన్, సయ్యద్, అతావుల్లా షేక్. నయం, పఠాన్ నిజాంఖాన్. తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో సమావేశమైన టీఎన్జీవో




సూర్య ప్రతినిధి ఖమ్మం

హైదరాబాద్ టీఎన్జీవోస్ భవన్ నందు టీజేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ మీటింగ్ కు ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి కొనిదెన (బుల్లెట్) శ్రీనివాస్ హాజరైనారు. ఈసమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, జాయింట్ సెక్రటరీ కోనార్ హరికృష్ణ ఏలూరి పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు...

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

-విలీన గ్రామాల మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

-మహిళల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు

-200 కోట్లతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు

-ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులను త్వరలో ప్రారంభిస్తాం

-ఖమ్మం నగరంలో పర్యటించి 3వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శనివారం ఖమ్మం నగరంలో పర్యటించి 3వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ఖమ్మం నగర పాలక సంస్థ 3వ డివిజన్ నందు ఎల్.ఆర్.ఎస్. నిధులు 50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 50 లక్షల టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈనాడు బైపాస్ రోడ్డు నుంచి బల్లెపల్లి వరకు కోటి 80 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, బల్లేపల్లి ఎస్సీ కాలనీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తన ఆప్త మిత్రుడు జగన్ లేకుండా డివిజన్ 3 లో





సమావేశం ఏర్పాటు చేయడం బాధాకరంగా ఉందని అన్నారు. జగన్ ఆశయాలను తన పదవి కాలంలో తప్పనిసరిగా పూర్తి చేస్తానని, ప్రజల సౌకర్యార్థం జగన్ కు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తానని మంత్రి అన్నారు.డివిజన్ 3 కు సంబంధించి ప్రతి పని చేస్తామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో విలీన గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, డ్రైయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పించి ఇప్పటివరకు 200 కోట్లరూపాయల విలువ గల పనులు మంజూరు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద మరో 150 కోట్లు ఖమ్మం కార్పొరేషన్ కు మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదనలు పంపానని, ఆగస్టు 15 నాటికి కనీసం మరో 100 కోట్లు మన నగరానికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.



ఖమ్మం నగరంలో 280 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు, 160 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఖమ్మం నగరంలో భూ గర్భ డ్రైనేజీ కోసం 200 కోట్ల మంజూరు చేశామని, నగరంలో మరో 220 కోట్లు అమృత్ నిధులు తీసుకొని వచ్చి త్రాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తామని, విలీన గ్రామంలో మౌళిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు.మనల్ని నమ్ముకున్న ప్రజల కోసం ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని, మహిళలు 200 కోట్ల ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా పూర్తి చేసుకున్నారని, మహిళలు నెలకు సరాసరి 3 వేల రూపాయలు ఆదా చేస్తున్నారని, ప్రభుత్వం ఆర్టీసీ



సంస్థకు 6700 కోట్ల రూపాయలు చెల్లించిందని అన్నారు.విద్యార్థులకు, యువకులకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి చర్యలు చేపట్టామని, గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీ భారం కూడా అధికంగా ఉందని అన్నారు. రైతులకు సన్న రకం ధాన్యంపై క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో కూడా సన్నబియ్యం పెడుతున్నామని అన్నారు. పాఠశాలలను మహిళా సంఘాల ద్వారా బాగు చేస్తున్నామని, పిల్లల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్, పెట్రోల్ బంక్ వంటి అనుకూలంగా ఉన్న ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. లిఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ 3వ డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ మంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నగరంలో అన్ని సౌకర్యాలతో 3వ డివిజన్ ను ఆదర్శవంతంగా తయారు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.లిఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 3వ డివిజన్ లో సీసీ రోడ్డు , డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. నగరంలో రోడ్లు, ఫుట్ పాత్, పార్కు, డ్రైయిన్ వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. విలీన గ్రామాల్లో అధికంగా నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్, ఏసీపీ వసుంధర, విద్యుత్ శాఖ డిఇ రామారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

యూరియా పంపిణీ కేంద్రాలైన తల్లాడ సొసైటీ, గంగిదేవిపాడు సొసైటీని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు.రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అవసరమైన యూరియా అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. యూరియా, ఎరువుల యొక్క వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## పేద ప్రజల కళ నెరవేర్చిన ఇందిరమ్మ రాజ్యం

**-అర్హులందరికీ తప్పనిసరిగా రేషన్ కార్డు ఇవ్వాలి.**

**- రేషన్ కార్డులను లబ్ధిదారులకి అందజేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నటువంటి రేషన్ కార్డులు నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో వారి కళ నెరవేరింది అని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ అన్నారు. శనివారం స్థానిక కొత్తూరు రైతు వేదిక లో ఎన్నాళ్ళ నుంచి ఎదురుచూస్తున్న పేద ప్రజల కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా ప్రారం భించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట దంపతులు మాట్లాడుతూ ప్రతి దానికి కూడా రేషన్ కార్డు ఎంతో అవసరం ఉంటుంది,కానీ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో పేద ప్రజల గురించి ఆలోచించకుండా మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపుకుంటూ వచ్చారు అని పెళ్లయి పిల్లలు పుట్టిన గాని రేషన్ కార్డు లేని పరిస్థితి, కుటుంబంగా గుర్తింపు లేని పరిస్థితి, ఎన్నో సంవత్సరాల వారి ఆశ నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు , రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అని ఆరోగ్యశ్రీ రావాలన్న రేషన్ కార్డు ఉండాలి,సన్న బియ్యం తీసుకోవాలన్న, విద్యార్థులకు స్కాలర్షిప్ రావాలన్న,ఇన్కమ్ సర్టిఫికెట్ రావాలన్న రేషన్ కార్డు ఉండాలి, ఏ గవర్నమెంట్ దానికి అప్లికేషన్ పెట్టుకోవాలన్న రేషన్ కార్డు ఉండాలి, కానీ గత ప్రభుత్వంలో రేషన్ కార్డ్ ఇస్తే పేదలందరూ వీటికి అర్హులు అవుతారనే ఒక దుర్బుద్ధితో , ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, ఈరోజు మీ దీవెనలతో వచ్చిన మీ ఇందిరమ్మ ప్రభుత్వం మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరూ కూడా మీ కుటుంబానికి గుర్తింపు ఉండాలని రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుంది అని అధికారులు కూడా ఇంకా ఎక్కడైనా అరా కొర ఆగిపోతే వాటిని వెంటనే పరీక్షించి లబ్ధిదారులకు చేకూరే లాగా చేయాలి, ప్రతి పేద ప్రజలకు అధికారులు ఓపికతో సమాధానం చెప్పి వారి గౌరవాన్ని కాపాడుకోవాలి అని సత్తుపల్లి నియోజకవర్గంలో అర్హత కలిగిన ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు రాలేదు అనే సమాచారం నాకు వస్తే తప్పకుండా ఆ అధికారులపై చర్యలు తీసుకోవటానికి మేము ఆలోచించము, ప్రజలే మరియు వారి బాగోగులే మాకు ముఖ్యము అని ఎవరైనా సరే ఏ గవర్నమెంట్ పథకానికైనా సరే మధ్యవర్తులకి కానీ ఎవరికైనా కానీ ఒక్క రూపాయి ఇచ్చే పని లేదు, ఎవ్వరైనా డబ్బులు అడిగితే వారి వివరాలు నేరుగా మాకు చేరవేయండి, చేరవేసిన




మరుక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఇది పేదల ప్రభుత్వం, బడుగు బలహీనుల కోసం ఆలోచించే ప్రభుత్వం, నిత్యం మీ ఎదుగుదలని కోరుకునే మన ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలల కాలంలో ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాల మీకు అందిస్తున్నాం, మీరు బాగుంటేనే రాష్ట్రం దేశం బాగుంటదని, అనునిత్యం మీకోసం తపించే ప్రభుత్వాన్ని మీరు ఎన్నుకున్నారు అని నిత్యం మీ అభివృద్ధి మీ సంక్షేమం కోసమే మేము బాధపడుతున్నాం,నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు మేము అందుబాటులో ఉండి, మీకు కావాల్సిన అవసరాలన్నీ మేము సమకూరుస్తున్నాం,మీ దయతో మాకు ఇచ్చిన ఈ గౌరవాన్ని మాకు ఊపిరి ఉన్నంతకాలం సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల బాగోగుల కోసమే శ్రమిస్తాము తప్ప మాకు ఏ ఆలోచన ఉండదు అని ఎవరికీ ఏ అవసరం ఉన్నా కానీ నేరుగా వచ్చి మమ్మల్ని కలవండి కలిసిన మరుక్షణమే మీ ఇబ్బందులు నెరవేర్చే బాధ్యత మేము తీసుకుంటాం. మీ కోరికలకు అనుగుణంగానే మీకు అవసరమైన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని చేసుకుంటూ వస్తున్నాము, రాబోయే రోజుల్లో కూడా మీ ఆసిస్సులు ఆశిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి బురదమయం...రోడెక్కిన జడలచింత గ్రామస్తులు



-రోడ్డు పనులు పూర్తిచేయని కాంట్రాక్టర్
-కొరవడిన ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ
-వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రోడ్డుపై బైఠాయించిన గ్రామ ప్రజలు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని జడల చింత గ్రామ ప్రజలు శనివారం ఉదయం జూలూరుపాడు,పాపకొల్లు గ్రామాల మధ్య రహదారిపై బైటయించి నిరసన తెలిపారు.జూలూరుపాడు నుంచి పాపకొల్లు రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ అలసత్వం వహించడంతో పనులు నిలిచిపోయి రహదారి గుంటలమయమై అస్తవ్యస్తంగా తయారైందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంట్రాక్టర్,ఆర్ అండ్ బి,ఇంజనీరింగ్ శాఖ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అసంపూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయడంతో వర్షానికి రోడ్డుపై నీరు చేరి గుంటలు ఏర్పడి బురదమయమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వర్షపు నీరు రహదారిపై నుంచి ఇళ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదే విషయంపై ఆర్ అండ్ బి,ఇంజనీర్ అధికారులకు తెలిపామని, రోడ్డు విస్తీర్ణ పనులు త్వరితగతిన పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ జాప్యం చేసా రని, అధికారులు పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించారని, దింతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆందోళన నిర్వ హించి రోడ్డుపై బైఠాయించడం జరిగి ందని గ్రామవాసులు తెలిపారు. గ్రామీణ రహదారులను అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం నిధులను కేటాయిస్తున్నా సంబంధిత ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖ అధికారులు అలసత్వం వహించడంతో రోడ్డు



అభివృద్ధి జరగడం లేదని, దీంతో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవ కాశం ఉంటుందని గ్రామస్తులు అంటు న్నారు.రహదారి రోడ్డు విస్తీర్ణ పనుల్లో నాణ్యత కొరవడిందని, కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు నిర్మాణాన్ని చేపడుతు న్నారని, కాంట్రాక్టర్ నుంచి ఆర్ అండ్ బి ఇంజనీర్ శాఖ అధికారులు మామూళ్లు తీసుకొని ఉదాసీనంగా వ్యవరిస్తున్నారని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి విధుల పట్ల అలసత్వం వహిస్తున్న ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని, రోడ్డు విస్తీర్ణ పనులు త్వరగా పూర్తిచేసి గ్రామానికి డ్రైనేజీల నిర్మాణం చేపట్టేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జడల చింత గ్రామస్తులు కలెక్టర్ ను కోరుతున్నారు. గ్రామస్తులు రోడ్డుపై కూర్చుని నిరసన తెలపడంతో సుమారు 30 నిమిషాల పాటు ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది.సమాచారం తెలిసిన జూలూరుపాడు పోలీసులు నిరసన తెలుపుతున్న జడల చింత గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి ధర్నాను విరమింపచేసారు.

# ప్రయాణం పదిలమేనా ...???

-భారీ గుంతలతో అశ్వరావుపేట మెయిన్ రోడ్లు
-అభివృద్ధి సరే మరమ్మత్తుల మాటేంటి



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వరావుపేట పట్టణంలో మెయిన్ రోడ్లలో ప్రయాణం నరకయాతనగా మారింది. భద్రాచలం రోడ్డు ఖమ్మం రోడ్డు జంగారెడ్డిగూడెం రోడ్డులలో రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ పనులు గత సంవత్సర కాలంగా జరుగుతుండగా దారి మొత్తం గుంతలమయంగా తయ్యారైంది. భారీ గుంతల నడుమ సగటు ప్రయాణికుడు ప్రయాణించే పరిస్థితి కనపడటం లేదు. హైదరాబాద్ నుండి రాజమండ్రి విశాఖపట్నం వెళ్లడానికి మరియు భద్రాచలం వెళ్లాలంటే అశ్వరావుపేట దాటవలసిందే. ఈ క్రమంలో భారీ వాహనాలు, స్థానికులు, ప్రయాణికులు ఈ గోతులమయమైన ప్రధాన రహదారులతో అనేక ఇబ్బందులు పడక తప్పడం లేదు.ఇక భద్రాచలం రోడ్డు మాటయితే ఒకపక్క రోడ్లు గుంతలు, రోడ్లపై డ్రైనేజీ తీయగా కొంత మట్టి విస్తరించి దిబ్బలుగా కట్టి చిన్న చిన్న గోతులుగా



ఏర్పడటం,మరోవైపు నత్తనడకన పనులు నడవడంతో గోతులమయమైన దారులలో ప్రయాణం, కొంతమేర వెళ్లాక చిన్న మొత్త ంలో కోతకు గురైన రోడ్లతో ప్రయాణికులు ఇక్కట్లు అంతా ఇంత కాదు. గడిచిన మూడు రోజులుగా వర్షాలు ఉండటం వల్ల బురద రోడ్లు, నీటి గుంతలతో ప్రజల ఇక్కట్లు ఆగమ్య గోచరంగా మారింది.

-రోడ్లు భవనాల శాఖ డిఈని వివరం కోరగా ..

గడచిన నాలుగు రోజుల నుండి వర్షాలు కారణంగా రోడ్లకు మరమ్మతులు చేయలేదు. వర్షాలు ముగిసిన వెంటనే కాంట్రాక్టర్లు రోడ్ల యొక్క మరమ్మత్తులను పూర్తి చేస్తారని వివరించారు.

# ఏదులాపురం మున్సిపల్ డివిజన్ 5,26,27 వార్డుల కాంగ్రెస్ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

ఏదులాపురం మున్సిపల్ కార్పొరేషన్ సూర్య మేజర్ న్యూస్.. ఖమ్మం రూరల్ మండల నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ కి రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్ దృష్టి లో పెట్టుకొని యువతకు ఆశాజ్యోతి ,రాబోయేకాలంలో కాబోయే దేశ్కి నేత రాహుల్ గాంధీ ఆశయాల మేరకు విభిన్న పథకాలతో తెలంగాణ అభివృద్ధికి కొత్త బంగారు బాటలు పరుస్తున్న యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వం లో యువతకు పెద్దపీట వేయాలని మన జిల్లా మంత్రి రాష్ట్ర రెవె న్యూ,గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు వారి ప్రధాన అనుచరుడు పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు , ఏదులాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి హరి నాథ్ బాబు , ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషోర్ నాయక్, బానోత్ హరి నాయక్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ లోని 5వ కేబీఆర్ నగర్ లోని వంశీ కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన 5వ ,26వ, 27వ డివిజన్ వార్డుల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది .5వ వార్డు కు గాను బానోత్ ప్రసాద్ నాయక్ ని,26వ వార్డు కు గాను బానోత్ సునీల్



బానోత్ ప్రసాద్ నాయక్
5వ డివిజన్ వార్డు అధ్యక్షులు



బానోత్ సునీల్ నాయక్
26వ డివిజన్ వార్డు అధ్యక్షులు



భూక్యా పుల్చంద్ నాయక్
27వ డివిజన్ వార్డు అధ్యక్షులు

నాయక్ ని ,27వ వార్డుకు గాను భూక్యా పుల్చంద్ నాయక్ ని వార్డ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ సభ్యులు, ఆయా వార్డు ముఖ్యులు,గ్రామస్తులు హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను అభినందించారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు తమ తమ వార్డు మరియు ప్రజల అభివృద్ధికి, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ కాంగ్రెస్ లక్ష్యల సాఫల్యం కొరకు నిర్విరామంగా కృషిచేస్తామని .. అంతే తమపై నమ్మకంతో అధ్యక్షులు గా నియమించిన పెద్దలందరికీ పేరు పేరునా కృత్షతలు తెలిపారు.

# ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గోడపత్రికల ఆవిష్కరణ




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా టెన్త్– ఇంటర్ ఓపెన్ స్కూల్ ప్రారంభిస్తున్నట్లు మండల విద్య వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ తో కలిసి ఓపెన్ స్కూల్ గోడ పత్రికలు, కరపత్రాలు, సమగ్ర సమాచార సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో పాఠశాల విద్యకు కళాశాల విద్యకు దూరమైన వారికి చదువుకోవాలని కోరిక తపన కలిగిన యువతీ యువకులకు తమ చదువును కొనసాగిం చేందుకు ఓపెన్ స్కూల్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది అని, 14 సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతి, 15 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఎవరైనా ఇంటర్మీడియట్ ప్రవేశం పొందవచ్చని, గతంలో టెన్త్ ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థు లకు సబ్జెక్టులు బదలాయించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా వివరాల కొరకు 8498884725 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునంద రెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబురావు, బాలు, సుశీల, పద్మ, మోతిలాల్, జయరాం, మీరా సాహెబ్, శ్రీనివాస్, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, సీసీఓ రమణ సీఆర్పీలు శిరీష నాగమణి తదితరులు ఉన్నారు.

# వైభవంగా బాలాజీ కళ్యాణం....



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవసానంలో శనివారాన్ని పురస్కరించుకొని శ్రీ బాలాజీ కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసా దాచార్యులు స్వామివారి కళ్యా ణాన్ని వేదమంత్రాలు, మంగళ వాయి ద్యాలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వ హించారు. అనంతరం స్వామి వారికి వెండి పుష్పార్చన కార్యక్రమం నిర్వ హించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ సిబ్బందితో కలిసి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

# ఏఎస్సైగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారిని అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హోదాలలో భాధ్యతలు నిర్వహించి... అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) పదోన్నతి పొందిన సిహెచ్. నాగేశ్వరరావు, ఎస్. హర్షా, సిహెచ్ చంద్రశేఖర్, బి. కిషన్ యండీ.ఖాజామొహినుద్దీన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – వర్షాకాలం, తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన తెలియజేస్తూ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు ఉన్నప్పుడు వ్యవసాయ పనులను వాయిదా వేసుకోని పిడుగుల బారి నుండి ప్రాణాలను రక్షించుకోవాలని కోరారు. పశువుల కాపరులు వరదలు అతిగా ప్రవహించే రహదారులలో వెళ్లకుండా సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని ఇళ్ళ ముందు వర్షపు నీటితో కాలువలు ప్రవహించేటప్పుడు పిల్లలను బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ దిశలోనే ఇళ్లల్లో కరెంటు మెయిన్ లను కరెంట్ స్విచ్‌లను తడిచేతులతో ముట్టకుండా జాగ్రత్తలు వహించాలని, వర్షాలు కురిసే సమయంలో పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యుత్ స్తంభాల దరిదాపులకు పోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు

**రేవంత్ రెడ్డికి, రేణుక చౌదరికి ఎప్పటికీ రుణపడి ఉంటాను ...**

**గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండలంలోని బాబు క్యాంప్ సిపిఐ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఎస్సీ ఎస్టి, బిసి సంఘాల అధ్యక్షులు కురుమల శంకర్, భూపతి శ్రీనివాస్ రావు, కొప్పుల రమేష్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని శాలువా, పూలమాల బొకేలతో శనివారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో 10 సంవత్సరాల పాటు నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ కోసం కష్టపడిన బీసీ బిడ్డ అయిన పసుపులేటి వీరబాబుని పార్టీ గుర్తించి గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం భద్రాద్రి జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ, సంఘాలు హర్షం వ్యక్తపరిచారు. అనంతరం పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు రేణుక చౌదరి కు ఎప్పటికీ రుణపడి ఉంటానని, తనకు ఇచ్చిన గ్రంథాలయ చైర్మన్ పదవిని తూచా తప్పకుండా, ముఖ్యంగా యువతకు ఉపయోగపడేలా సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల రామనాథం, మల్లెల ఉషారాణి, పొన్నం ఉపేందర్ నాయుడు, పితాని సత్యనారాయణ, మునీల, తాండ్ర వెంకటేశ్వర్లు, కోదాడ శ్రీనివాస్, రాజేశ్వరి, కొప్పుల రమేష్, కత్తి బాలకృష్ణ, బిసి నాయకులు వీరబాబు అభిమానులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యా ప్రమాణాలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే జారే

**విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించిన ఎమ్మెల్యే**



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారే ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా తానే ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలను గమనించి, వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థుల నుండి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)** – ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంను చూసి ఓర్వలేక, మతిభ్రమించి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపాడులో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో శనివారం జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం ఆర్ఎఫ్, రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ రాష్ట్రంలో వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మతిభ్రమించి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బూర్గంపాడులో ప్రజా సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నామని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయన్నారు. పేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఈ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి సకాలంలో చెక్కులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పేదలకు ఆహార భద్రతను కల్పించే లక్ష్యంతో నూతన రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేసినట్లు, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందేలా మంజూరు చేయిస్తున్నామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి, వారి చికిత్సకు తన వంతు సహాయాన్ని అందిస్తున్నామని, ఈ సహాయం అనేక కుటుంబాలకు భరోసాను ఇస్తోందన్నారు. సంక్షేమ పథకాలే కాకుండా, నియోజక వర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణం, తాగునీ టి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడంతో పాటు, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో, వారి సమస్యలను పరిష్క రించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి ,ఆర్ఐలు నరసింహారావు, వీర్రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌జి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – ఎస్ ఎస్ జి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 సర్వేల్లో భాగంగా టేకులపల్లి మండలంలోని బేతంపూడి గ్రామపంచాయతీని స్టేట్ కో ఆర్డినేటర్ జి .సురేష్,సర్వే టీం సభ్యుడు రవిచంద్ర శనివారం సందర్శించారు. డంపింగ్ షెడ్ పని చేస్తుందా లేదా, కంపోస్టు ఎరువు తయారు చేస్తున్నారా లేదా గ్రామంలో పొడి ,తడి చెత్త ,వేరు చేస్తున్నారా ,లేదా, వేసిన ఎలా డిస్పోస్ చేస్తున్నారని పరిశీలించారన్నారు. పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వైద్యశాల, రిలీజియన్ మసీదు లను, మరుగుదొడ్ల వినియోగం,ఇంకుడు గుంతల అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారన్నారు. గ్రామంలోని 16 ఇండ్లను సందర్శించి ,ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వినియోగం, తడి, పొడి చెత్త, వేరు చేయు విధానం, కుటుంబీకులను అడిగి, అంశాలను అడిగి తెలుసుకొని, సర్వే వారికి ఇచ్చిన అంశాలను, మొబైల్ యాప్‌లో ఎంట్రీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న రికార్డుల మెయింటెనెన్స్ ,తర్వాత ప్రజలకు అవగాహన కోసం వేసే ,వాల్ పోస్టర్స్, పెయింటింగ్స్ , మొబైల్ యాప్ లో రికార్డ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, ఎంపీఓ గాంధీ,రేవతి, ఏపీవో కాశంగి శ్రీనివాస్,సెక్రటరీ, ఏపీఎం రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రం తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కు కేటాయించిన స్థలంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలి

**జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ ను కలిసిన అఖిలపక్షం నాయకులు**

**ఉప మార్కెట్ ను శాశ్వత మార్కెటుగా ఏర్పాటు చేయాలని డిమాండ్**

**డిఎంఓ కి వినతిపత్రం అందచేసిన అఖిలపక్షం నాయకులు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రభుత్వం మార్కెట్ కు కేటాయించిన స్థలంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి,శాశ్వత మార్కెట్ ను ఏర్పాటు చేయాలని జూలూరుపాడు అఖిలపక్షం నాయకులు జిల్లా మార్కెటింగ్ అధికారిఎంఏ అలీమ్‌కు వినతి పత్రంఅందచేసారు.ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్‌నుఎంఏ అలీమ్ శనివారం సందర్శించారు. జూలూరుపాడు అఖిలపక్షం నాయకులు ఏన్కూర్ మార్కెట్ కార్యాలయంలో ఆయనను కలిసి జూలూరుపాడు మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను వివరించారు. అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ మార్కెట్ కొరకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని,ఆ స్థలాన్ని చదునుచేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని కోరారు. గత 20 సంవత్సరాల క్రితం ప్రజా సంఘాల పోరాటాలతో మార్కెట్‌ను సాధించుకున్నామని,అనేక పోరాటాల ఫలితంగా జూలూరుపాడు మండలానికి పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని,రెవిన్యూ శాఖ మార్కెట్ కు 11 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు.ఆ స్థలంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని కోరారు. జూలూరుపాడు ఉప మార్కెట్ లో కొనుగోలు,అమ్మకాల ద్వారా సెస్ రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా..మార్కెట్లో పనిచేసే హమాలీ,పత్తి విక్రయించేందుకు వచ్చిన రైతులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. జూలూరుపాడు లో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్,జిల్లా అధికారులకు పలు సందర్భాల్లో వినతి పత్రాలు అందివ్వడం జరిగిందని,నేటికి శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయడంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారన్నారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు బానోతు ధర్మ,యాసా నరేష్, లకావత్ నాగేశ్వరావు, బానోత్ మధు, రాజా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి..

**ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయాలి..**

**వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి...**

**ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి**




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు అయినటువంటి మలేరియా,డెంగ్యూ, అతి సార ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం పై అధికారులు సరైన నివేదికలు ఇవ్వకుండా పనులు జాప్యం చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు తగిన సమాచారం అందించాలని దాని ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రెడ్డి పనులు పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన తొలగించి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీలో వృద్ధులు వేలిముద్రలు పడకుండా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్క రేషన్ షాప్ నందు కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా రేషన్ షాపులను పెంచాలని దాని ద్వారా నిరుద్యోగులకు అవకాశం దొరుకుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిధులు మంజూరు చేయడంలో క్షేత్రస్థాయిలో ఆధార్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వలన కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఉపాధి హామీ పథకం, ఇంజనీరింగ్ తదితర శాఖల ద్వారా చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించారు. పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ నూతన పద్ధతి ద్వారా మట్టి ఇటుకలతో ప్రహరీ గోడలు నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆర్టికల్ 279 ద్వారా భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, రోడ్ల మంజూరు వంటి ప్రతిపాదనను అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ , భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతం



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్‌న్యూస్) –** రోటరీ మెటర్నల్ చైల్డ్ హెల్త్ వారోత్సవాల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో స్థానిక గాజుల రాజం బస్తీలోని అంగన్వాడి సెంటర్లో గర్భిణీలకు శనివారం సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ హాజరై మాట్లాడుతూ గర్భిణులు ఆహారం, ఆరోగ్యం పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం చేస్తున్నటువంటి సామాజిక సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల రవికుమార్, శ్రీరామనేని చలపతిరావు, సీనియర్ రొటేరియన్లు అంకం పాపయ్య, సిరిమల్ల సత్యనారాయణ క్లబ్ పూర్వ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, దుర్గారాణి, ట్రైనర్ ఆనంద్ కుమార్, నాగ రాజశేఖర్, పగడాల సుధారాణి, సూరిశెట్టి భాస్కర్, మేకల నాగబాబు, అంగన్వాడీ సూపర్వైజర్ బి శారద, తదితరులు పాల్గొన్నారు.

# టీం సంభవ ఫౌండేషన్ ఔదర్యం

**నిరుపేద గిరిజన విద్యార్థులకునోటు బుక్స్, బ్యాగులు స్టేషనరి పంపిణీ**





**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని తిప్పకుంట, గట్టుమల్ల, బాబోజీతండా, కొత్తూరు, బట్టుతండా, ప్రాథమిక పాఠశాలల్లోని 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ 1లక్ష విలువైన బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరి శనివారం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటి సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేయూతతో గట్టుమల్ల పంచాయతీ గంగమ్మకాలనీ లో రూ 2 లక్షలతో అంగన్వాడీ భవనాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో వాలంటీర్ రూప్లా నాయక్ ఇక్కడి విద్యార్థులకు బ్యాగ్ లను అందించేలా చూడాలని కోరగా టీం సంభవ ఫౌండేషన్ తరఫున విద్యార్థులకు బ్యాగ్స్, నోట్స్, స్టేషనరి అందజేశామన్నారు. అదేవిధంగా గంగమ్మ కాలనీ మధ్య గుంపు వారికి బట్టలు కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లా ప్రజలకు తమ వంతుగా సహాయ, సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా టీం సంభవ ఫౌండేషన్ సత్యప్రసాద్, పృథ్వీ, పురుషోత్తం, దేవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అంజన్ రావు కుటుంబానికి చేయూతనందించిన తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణ పరిధిలోని పాలకోయ తండా నివాసి మున్నూరు కాపు కులస్థుడు కోల అంజన్ రావు కుమారుడు కోలా సాయి చరణ్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నదనే విషయాన్ని సంఘ సభ్యులు తోట రామకృష్ణ తెలంగాణ మున్నూరుకాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కాంపెల్లి కనకేష్ పటేల్ తమ మున్నూరు కాపు సంఘం వాట్సాప్ గ్రూప్ లో ఇట్టి విషయాన్ని తెలియపరచగా గ్రూపు సభ్యులు 64 మంది స్పందించి తమ వంతుగా రూ 72,816లు విరాళాలు అందించారు. ఆ డబ్బులను శనివారం సంఘ సభ్యులు అంజన్ రావు కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఆ యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇప్పుడు అంజన్ రావు కుటుంబానికి సహాయం చేసినట్లుగానే గతంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన శ్రావణపు పెద్దులు కుటుంబానికి రూ 46203లు, అదేవిధంగా సోములగూడెం గ్రామానికి చెందిన పెద్దినీటి అనసూర్య కుటుంబానికి రూ 69 వేలు తమ సంఘ సభ్యుల ద్వారా విరాళాలు సేకరించి అందించడం జరిగిందని తెలిపారు. మున్నూరు కాపు కులస్తులకు ఏమైనా సహాయం అవసరమైతే తెలియపరచగానే సంఘంలోని సభ్యులు స్పందించిన తీరు అద్భుతం అని, విరాళాలు అందించిన మున్నూరు కాపు సోదర, సోదరీమణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆకుల ఆనంద్, చింతా నాగరాజు, మద్దుల వీర మోహన్ రావు, తోట రామకృష్ణ, బాలినేని సత్యనారాయణ, పూజల ప్రసాద్, అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకులో సింగరేణి ఉద్యోగులకు ఉచిత ప్రమాద భీమాసౌకర్యం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం ఉదయం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జీఎం వి.కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఇంతకుముందు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా కార్పొరేట్ శాలరీ ఖాతా కలిగిన ఉద్యోగులకు ప్రమాదబీమా కింద రూ 1.25కోట్ల బ్యాంకు వారు ఇచ్చేవిధంగా ఒప్పందం చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగులు సూపర్ సాలరీ అకౌంట్ స్కీం క్రింద మార్చుకున్నట్లయితే పది లైఫ్ ఇన్సురెన్స్ ప్రమాదబీమా వర్తించేవిధంగా సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకోవడం జరిగిందని జీఎం తెలిపారు. కావున పంజాబ్ నేషనల్ బ్యాంక్ నందు శాలరీ ఎకౌంటు కలిగిన ఉద్యోగులు తమ ఎకౌంటును పంజాబ్ నేషనల్ సూపర్ శాలరీ అకౌంటు స్కీం క్రింద సంబంధిత బ్యాంకు శాఖనందు మార్చుకొని ప్రమాదబీమా సౌకర్యాన్ని పొందాలని జీఎం కృష్ణయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన వృత్తి జర్నలిజం...

## జర్నలిజం ఔన్నత్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### మీడియా సమావేశంలో తాళ్లూరి హరిబాబు




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** దేశంలో విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని, సమాజానికి దిక్సూచి లాంటిదని, దాని ఔన్నత్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని యారో ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి హరిబాబు అన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది జర్నలిస్టులు సమాజానికి దిశా నిర్దేశం చేస్తుంటే మరి కొంతమంది జర్నలిస్టుల ముసుగులో అక్రమాలకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ మధ్య కాలంలో నిరుద్యోగ యువతకు తన వంతుగా సహకరించటం బాధ్యతగా గుర్తించి ఏజెన్సీ ద్వారా యువకులకు ఉపాధి కల్పిస్తుంటే గిట్టని వారు, మీడియా ముసుగు ధరించి బెదిరింపులకు పాల్పడుతున్నారని, డబ్బులు ఇవ్వకపోతే వ్యతిరేక కథనాలు రాయడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పాల్వంచకు చెందిన ఓ విలేఖరి లక్ష రూపాయలు ఇవ్వకపోతే వ్యతిరేక కథనాలు రాస్తా అని బెదిరించి, తనపై అసత్య ప్రచారాలు చేస్తూ, తన మనోభావాలను దెబ్బతీసే విధంగా, తన పరువుకు భంగం కలిగించే విధంగా , అవాస్తవాలతో కూడిన వరుస కథనాలు రాయడం జరిగిందన్నారు. దీనిపై మనోవేదనతో, తనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేశామని, వారి ఆదేశాల మేరకు సాక్షాదారాలను పరిశీలించిన పోలీసులు బెదిరింపులకు పాల్పడిన సదరు జర్నలిస్ట్ పై కేసు నమోదు చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ప్రభుత్వం ఈ కోవకు చెందిన జర్నలిస్టులపై కఠిన వైఖరి అవలంబించాలని, మీడియా రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇటువంటి చర్యలను ఖండించాలని కోరారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన సిపిఎం నాయకులు






**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లును పాల్వంచ టౌన్ సిపిఎం పార్టీ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ నాయకులు శనివారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ గాంధీనగర్ లో పేదల కోసం నిర్మాణం చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మధ్యలోనే నిర్మాణాలు ఆగిపోయయని, మరికొన్ని పునాదుల దగ్గరే ఉన్నాయన్నారు. నిర్మాణమైన ఇండ్లు కూడా సరైన క్వాలిటీ లేకపోవడం వలన అప్పుడే పెచ్చులు ఊడిపోతున్నాయని, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆర్భాటంగా మొదలుపెట్టిన ఇండ్లు నిరుపయోగకరంగా ఉన్నాయన్నారు. ఆగిపోయిన ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అధికారులు స్పందించకుంటే ఎన్నో ఏళ్లుగా ఇంటి కోసం స్థలం కోసం ఎదురుచూస్తున్న ప్రజల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసీరామ్, పార్టీ నాయకులు కే సత్య, వి సత్యవాణి, సులోచన, బి మాధవి, కాంతి, వింజ రాములు, గౌస్య, బాసనారాయణ, సోమలింగం, తదితరులు పాల్గొన్నారు.

# మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిచేలా చర్యలు తీసుకోవాలి





### అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ ఆదేశాలు జారీ

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు లేక మూతపడిన జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను తిరిగి తెరిచేందుకు విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని ) సౌరబ్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. మండలంపరిధిలోని ఎంపీపీఎస్. నారాయణరావుపేట, ఎంపీపీఎస్. భోజ్యా తండాలను అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల గ్రామాల్లో తక్షణమే ఇంటింటికి సర్వే చేపట్టి, పూర్తి డేటాతో రెండు రోజుల్లో నివేదికను తనకు స్వయంగా సమర్పించాల్సిందిగా ఎంఈఓ శ్రీరామ్మూర్తి ని ఆదేశించారు. సర్వేద్వారా బడి ఈడు పిల్లలను గుర్తించి, ఆ పిల్లలను ఈ పాఠశాలలలో చేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. అన్ని వసతులతో కూడిన భవనాలు ఉన్నా కూడా ఎందుకు విద్యార్థులను పాఠశాలకు పంపించడం లేదని గ్రామస్థులను ప్రశ్నించారు. ఈ పాఠశాలలు మూతపడటానికి గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఈ రెండు చోట్ల పాఠశాలను పునః ప్రారంభం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్. బోజ్యా తండను సందర్శించినప్పుడు, పాఠశాలలోని తరగతి గదులను గ్రామంలో కొందరు పాఠశాల గదులను స్వాధీనం చేసుకొని డిజె సౌండ్ సిస్టం, శుభకార్యాలకు సంబంధించిన డెకరేషన్ సామాన్లను భద్రపరిచారు. వాటిని చూసిన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రూరల్ ఎస్ఐకు ఫోన్ చేసి పాఠశాలకు రప్పించి గదిలో ఉన్న సామాన్లు అన్నిటిని స్వాధీనం చేసుకొని తక్షణమే సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై కి ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల ఆవరణ మొత్తాన్ని ప్రైవేటు వ్యక్తులు తమ స్వంత పనులకు వినియోగించుకోవడం చట్టరిత్యా నేరమని, వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో భాగంగా ఎంపీపీఎస్ . నాగారం పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. తరగతిలోని విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలు జవాబులు చెబుతూ చక్కగా స్పందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగారంను కూడా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. డిజిటల్ తరగతులకు సంబంధించి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ టీవీలను, సాఫ్ట్వేర్ ను సరైన రీతిలో పిల్లలు వినియోగించుకునే విధంగా, వాటిని సద్వినియోగ పరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో స్టాక్ రిజిస్టర్, సానిటరీ మెటీరియల్ రిజిస్టర్ ఇతర పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు అందుబాటులో లేకపోవడం, పాఠశాల సామాగ్రి అస్తవ్యస్తంగా ఉండడం పట్ల ప్రధానోపాధ్యాయుడి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పాఠశాలలలో, పాఠశాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు ప్రధానోపాధ్యాయుల వద్ద అందుబాటులో ఉండాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్. కె. సైదులు ఎన్. సతీష్ కుమార్ మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5గని ఏజెంట్‌గా విధులు చేపట్టిన రామ్ బరోస్ మహతో

### ఘనంగా సన్మానించిన ఐఎన్ టీయూసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా పీవీకే 5గని ఏజెంట్‌గా రామ్ బరోస్ మహతో నూతనంగా శనివారం విధులు చేపట్టారు. ఈ క్రమంలో మేనేజర్ శ్యామ్‌ప్రసాద్ కార్యాలయంలో ఐఎన్‌టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసి నాయకులు ఏజెంట్‌ని కలసి పూలబొకే, శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా 72సంవత్సరాల నుండి నడుస్తున్న అతి పురాతనమైన మైన్‌లో యువ కార్మికులతోపాటు అనుభవం గల సీనియర్ కార్మికులు సేఫ్టీ తో పాటు ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ నీ పెంచడంలో దోహద పడతారని ఏజెంట్ కి తెలియజేశారు. మేనేజ్మెంట్ సైడ్ నుండి అండర్ గ్రౌండ్ లో వున్న పని ప్రదేశాలలో సేఫ్టీ, వెంటిలేషన్, మంచినీటి సౌకర్యాలతో పాటు పనికి అవసరమైన పని ముట్లను కార్మికులకు అందుబాటులో ఉంచాలని కోపారు. గతంలో పనిచేసిన ఏజెంట్లు గని జీవిత కాలాన్ని పెంచడంలో కృషి చేసారని, అదేవిదంగా కృషి చేయాలనీ ఏజెంట్ ను కోరారు .ఐఎన్ టీయూసి యూనియన్ నుండి అన్నివిషయాలలో సహాయాసహకారాలు అందిస్తామని ఏజెంట్ కు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబెర్స్ సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య,వర్కమెన్ ఇన్స్పెక్టర్ జి నవీన్,సేఫ్టీ కమిటీ మెంబెర్ సాయిప్రసాద్ ఓ ఎం, మైన్స్ కమిటీ మెంబెర్ ఘన్ శ్యామ్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లలా సాంబమూర్తి, ఐ ఎన్ టీ యు సి నాయకులు షబ్బీర్, రంగినేని వెంకటేశ్వర్లు, రామారావు, రామస్వామి, రఘు, వీరాస్వామి, సోమయ్య, రమేష్, పవన్, రహీం,వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# రామ సహాయం రఘురామరెడ్డి చేతుల మీదుగా రూ 50 లక్షల క్రీడా సామాగ్రి పంపిణీ



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి పరందామరెడ్డి ఆధ్వర్యంలో డిఎంఎఫ్ (టి) నిధులతో రూ 50 లక్షల క్రీడల సామాగ్రిని కొనుగోలు చేసి, క్రీడా సామాగ్రిని పలు క్రీడ సంఘాలకు, క్రీడాకారులకు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. పా. పాటిల్ చేతుల మీదుగా ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా అడిషనల్ కలెక్టర్ డిఆర్ డిఓ విద్య చందన, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ నరేష్, పలు క్రీడా సంఘాల కార్యదర్శులు, పిడి లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సి.ఎం.డి జోలికొస్తే ఖబర్దార్

## సింగరేణి జెఏసి రాష్ట్ర నాయకుడు డాక్టర్ శంకర్ నాయక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి డిస్మిస్ కార్మికుడు జి.కె.సంపత్ కుమార్ నిత్యం సింగరేణి సి.ఎం.డి ఎన్. బలరాం, ఎస్. ఆర్.టీ.ఎస్ మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పుడు ఫిర్యాదులు చెయ్యడాన్ని యావతే గిరిజన సమాజం తీవ్రంగా ఖండిస్తుందని సింగరేణి జె ఏ సి రాష్ట్ర నాయకుడు డాక్టర్ శంకర్ నాయక్, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోళ్ళు రమేష్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి అనుమతితో సింగరేణి సింఎండిగా పనిచేస్తున్న ఎన్.బలరాంని అక్రమంగా ఆ పదవి చేపట్టాడని గోబెల్స్ ప్రచారం చేస్తూ కోర్టులో కేసు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాట్లు తెలిపారు. ఈ కేసుకు సంబందించిన హైకోర్టు ప్రొసిడింగ్స్ ని జి.కె. సంపత్ కుమార్ వీడియో రికార్డింగ్ చేసి వాట్సాప్ ద్వారా బలరాంని కించపరిస్తే సింగరేణి, పరిసర ప్రాంత గిరిజనులంతా ఏకమై అతన్ని తరిమి కొట్టడానికి కూడా వెను కాడరని వారు హెచ్చరించారు. సంపత్ కుమార్ జర్నలిస్ట్ మీద దాడి చేసి మెడికల్ అన్ ఫిట్ లో కార్మికులను దోచుకొని, కొంతమంది ఆత్మహత్యలకు కారణంయాడని ఆరోపించారు. సింగరేణి సంస్థ సి ఎండీ మీద అసత్య ప్రచారాలు మానుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జి. శంకర్ నాయక్, ఎల్. హెచ్. పి. ఎస్. రాష్ట్ర నాయకులు, బానోత్ రమేష్ నాయక్, ఆల్ ఇండియా బంజారా నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను శనివారం తిప్పనపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు అందుకున్నారు. ఈ చెక్కులు ధరావత్ పార్వతి, సయ్యద్ మహబూబ్ అలీకి క్యాంప్ కార్యాల ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అభినందన సభ






**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్) -** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసారు.ఈ అభినందన సభకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 5 వందలకు పైబడి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయ అభినందనలు తెలిపి వారి తల్లిదండ్రులను, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తమకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించి, పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడ్డారని విద్యార్థులు తెలిపారు. అర్థం కాని అంశాలను ఒకటికి రెండుసార్లు అడిగి తెలుసుకునేందుకు ప్రయత్నించాలని విద్యార్థులకు తెలిపారు. లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి క్రమశిక్షణతొ కూడిన విద్యాబోధనను అందించారని, విద్యార్థులు పాఠశాలలో మంచి మార్కులు సాధించి వారి భవిష్యత్తుకు బాటలు నిర్మించుకోవాలని తెలిపారు.ఈ ఆత్మీయ అభినందన సభలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమా, సురపనేని శాంతకుమారి,పి కుమార్, మహేశ్వరి,పి రామనాథం, జివిఆర్ ప్రసాద్, జి వెంకటేశ్వర్లు, బోడ కృష్ణ, బి సునీత, వి శకుంతల, పిడి అరుణ, విద్యార్థుల తల్లితండ్రులు చొప్పకట్ల చంద్రశేఖర్ శర్మ, నంద్రు గురుమూర్తి, భూక్య శ్రీను, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సక్సెస్ తోనే లక్ష్యం సాధ్యం....

## సైకాలజిస్ట్ డా జి వీరభద్రం ...





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రతి విద్యార్థి సక్సెస్ ను అలవాటు చేసుకున్నప్పుడే లక్ష్యసాధన సాధ్యం అవుతుందని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ జి వీరభద్రం (ఎంఎ, ఎంఎస్సి, పిహెచ్ డి,) అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ ఆధ్వర్యంలో 'సక్సెస్' పై మోటివేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ జి వీరభద్రం విచ్చేసి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్సెస్ అవ్వాలనే ప్రతి ఒక్కరూ అన్నివేళలా సన్నద్ధం గా ఉండాలి, లక్ష్యసాధన కోసం లిమిట్ లేకుండా పనిచేయాలని, ప్రతి విద్యార్థి వ్యక్తిత్వం వికసించినప్పుడే లక్ష్యసాధన సులభంత్రం అవుతుందని, మనం చేసే పనిలో శ్రద్ధ అంకిత భావం ఉండాలని, కష్టాన్ని అధిగమించినప్పుడే సక్సెస్ మీతో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బాలాజీ సత్సంగం సభ్యులు కొత్తగొండ్ల సీతయ్య, , విద్యార్థులు, తదితరులున్నారు.

# స్మశాన వాటికల కోసం కృషి చేస్తున్నాం

## రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీమ్ ఖురేషి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** స్మశాన వాటికల కోసం కృషి చేస్తున్నామని రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. శనివారం పాత డిపో నయీమ్ ఖురేషి మైనార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కొత్తగూడెం మూర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్, స్మశాన వాటిక కు సిసి రోడ్లకు సంబంధించి రూ. 20 లక్షలు నిధులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చొరవతో మంజూరు అయ్యాయన్నారు. అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఖురేషి తెలిపారు. అయితే ఈ స్మశాన వాటిక గత 50 - 60 సంవత్సరాల నుంచి వాడకంలో ఉందని పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు కనునానికి భూమి సరిపోవట్లేదని ఈ విషయమై శాసనసభ్యులు కూనంనేని దృష్టికి తీసుకెళ్లమన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమిని దాంతోపాటు చుంచుపల్లి మండలంలో ఉన్న సుమారు ఎకరం 10 గుంటల భూమిని అతి త్వరలో ముస్లిం సోదరులకు ఇప్పించడానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. గత నెల నుండి మండల సర్వేయర్లు తమ ట్రైనింగ్ లో ఉన్న కారణంగా కొంత ఆలస్యం జరిగిందని త్వరలో పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమి అక్రమణకు గురైందని వారికి తొలగించి ముస్లింల స్మశాన వాటిక కొరకు ఉర్దూ ఘర్ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాదిరి, బాబు జానీ ఖాన్, ఉర్దూగర్ సెక్రటరీ మొహమ్మద్ షరీఫ్, జావీద్ సాటే, జుబేర్ సాబ్,ఖమర్ భాయ్, ఎండి హమీద్, యకూబ్, ఉర్దూ ఘర్ మేనేజర్ బాబర్, జమాల్,షైక్ షమ్మీద్దీన్,షైక్ హుస్సేన్, ఎండీ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యులకు ప్రశిక్షణా తరగతులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** శ్రీ సరస్వతి శిశు మందిర్, బొల్లోరు గూడెం,పాల్వంచ పాఠశాల లో , వరంగల్ ,ఖమ్మంవిభాగ్ లో పనిచేస్తున్న ఆచార్యులకు రెండు రోజులు ప్రశిక్షణ తరగతులు జరుగుతున్నాయి. శిశు ప్రాథమిక విద్యార్థులకు విద్యా బోధన చేయుటలో మెలకువలను దిశా నిర్దేశం చేయుటకు ఉన్నత విద్యా ప్రమాణంలో మంచి ప్రావీణ్యం కలిగిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత ఆచార్యులు పర్యవేక్షణలో భాగంగా శిక్షణ శిబిరంలో శిక్షణను అందిస్తున్నారు. ప్రశిక్షణ తరగతులకు 10 పాఠశాలల ఆచార్యులు 70 మంది హాజరయ్యారు. ఈ విద్యా శిక్షణ కార్యక్రమంలో విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ చింతకింది కృష్ణ మూర్తి, విభాగ్ సెక్రటరీ శ్రీనివాస్,శ్రీ సరస్వతీ శిశు మందిర్ కార్యదర్శి ఆకుల ఆనంద్, విభాగ్ సహా కార్యదర్శి పిల్లి రాజేశ్వర రావు,శ్రీ సరస్వతీ శిశు మందిర్ కొత్తగూడెం జిల్లా కేంద్ర కోశాధికారి ఆర్ ఎస్ రామానుజమ్,శ్రీ సరస్వతీ శిశు మందిర్ బొల్లోరి గూడెం ప్రధానాచార్యులు జె సుజాత,భద్రాచలం ప్రధానాచార్యులు గీత, ఖమ్మం శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రధానాచార్యులు సంతోష గౌతం, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి లకావత్ గిరిబాబు పరామర్శ

## రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ నేత



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు పరామర్శించారు. రాజేశ్వర్ రెడ్డి ఇటీవల ఓ ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.పార్టీ వ్యవహాల నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన గిరిబాబు పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శాస్త్ర చికిత్స నుంచి త్వరగా కోలుకోవాలని లకావత్ గిరిబాబు ఆకాంక్షించారు.

# ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేసే నూతన జాతీయ విద్యా విధానము జాతీయ సదస్సుకు పెసర ప్రభాకర్ రెడ్డి కి ఆహ్వానం

**– తిరుమలయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి**

**–ఈనెల 29వ తేదీన గౌరవ ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేసే విద్యా సదస్సుకు రావలసిందిగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ తరపున సెక్రటరీ సంజయ్ కుమార్ ఆహ్వానం పంపినారు.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
నూతన జాతీయ విద్యా విధానము 2020 యొక్క 5వ వార్షికోత్సవాన్ని ఢిల్లీలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్నది. ఢిల్లీ –ప్రగతి మైదాన్ లోని భారత్ మండపం లోని ప్లీనరీ హాల్ ఇందుకు వేదిక కానున్నది. జూలై 29వ తేదీన జాతీయ విద్యా విధానం పైన జరిగే ఈ జాతీయ సదస్సును గౌరవనీయులు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రారంభం చేయనున్నారు. అఖిల భారతీయ శిక్షా సమాగం పేరిట నిర్వహిస్తున్నటువంటి ఈ 5వ జాతీయ విద్యా విధానం వార్షిక సదస్సుకు దేశవ్యాప్తంగా మెంటరింగ్ సేవలు అందిస్తున్న మెంటార్లకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆహ్వానం పలికింది. దీనిలో భాగంగా నేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్ లో సభ్యుడైన పెసర ప్రభాకర్ రెడ్డిని 29వ తేదీన గౌరవ ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేసే విద్యా సదస్సుకు రావలసిందిగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ తరపున సెక్రటరీ సంజయ్ కుమార్ ఆహ్వానం పంపినారు. పెసర ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమల పాలెం లో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారుఅన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి విద్యారంగ ప్రముఖులు, మేధావులు విషయ నిపుణులు, నేషనల్ మెంటారింగ్ మిషన్ సభ్యులు పాల్గొనే ఈ విద్యా సదస్సులో విద్యారంగములోని నూతన పోకడల పైన మరియు విద్యా రంగంలో మరియు వివిధ సబ్జెక్టులలో బోధన అభ్యసన ప్రక్రియలలో భారతీయ భాషల యొక్క ప్రాముఖ్యత పైన మరియు బోధనా అభ్యసన ప్రక్రియలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డిజిటల్ ఇనిషియేటివ్స్ ని ఉపయోగించడం పైనప్రాథమిక మరియు సెకండరీ స్థాయి విద్యలో అనుసరించాల్సిన వివిధ విధానాల పైన మరియు 2030 నాటికి సాధించాల్సిన 100% గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో వంటి జాతీయ నూతన విద్యా విధానం 2020లో పేర్కొన్న అన్ని అంశాల గురించి చర్చించనున్నారని నేషనల్ మెంటరింగ్ మిషన్ సభ్యులు పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పెసర ప్రభాకర్ రెడ్డి నేషనల్ మెంటాలియన్ మిషన్లో భాగంగా జాతీయస్థాయిలో ఆరు సెషన్స్ తీసుకొని ఐదు పాయింట్లుగాను 4.7 అనే ఉత్తమ రేటింగ్ను సాధించినారు. ఈ జాతీయ విద్యా సదస్సుకు ఆహ్వానం పంపటం పట్ల పెసర ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేసి విద్యాసదస్సుకు హాజరవుతున్న ప్రభాకర్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి. మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు. జిల్లా విద్యాశాఖ అధికారి.స్వామినేని సత్యనారాయణ. ఏ ఎం ఓ రాజశేఖర్. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం. అభినందించారు.

# నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన..

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**–పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలి**

**–వందశాతం పన్నుల వసూలుకు కార్యాచరణ**

**–అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి**

**–ఖమ్మం నగరపాలక సంస్థ కార్యకలాపాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పన్నులు చెల్లించే ప్రజలకు మెరుగైన వసతుల కల్పన బాధ్యత నగరపాలక సంస్థ పై ఉందన్నారు. రహదారులు, పారిశుద్ధ్యం, వసతుల కల్పన పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోడ్లు, డివైడర్లు, కూడళ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రతిరోజూ పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. డివైడర్ల వెంబడి, రోడ్డు కిరువైపుల పిచ్చి మొక్కలు శుభ్రపరచాలన్నారు. మీడియన్స్ లో అతిగా పెరిగిన మొక్కలు కట్ చేయడం జరగాలన్నారు. సైన్ బోర్డ్, సూచికలు ఒరగడం, పడిపోవడం జరిగితే సరిదిద్దాలన్నారు. పబ్లిక్ టాయిలెట్ ల నిర్వహణ పటిష్టంగా చేయాలన్నారు. ప్రతి పబ్లిక్ టాయిలెట్ వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేసి, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ప్రజల్లో ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. అందుబాటులో ఉన్న మెషినరీ, వాహనాలు రన్నింగ్ కండీషన్ లో ఉండాలని, సమర్థవంతంగా అంతటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్లాంటేషన్ చక్కగా చేపట్టాలన్నారు. అన్ని రోడ్లు, డివైడర్లలో వంద శాతం ప్లాంటేషన్ చేయాలన్నారు. ఈ సంవత్సరం పన్నుల డిమాండ్. 31 కోట్లు, బకాయిలు 14 కోట్లు, మొత్తం 57 కోట్లు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. బకాయిదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరి వరకు కాకుండా డిసెంబర్ లోగానే పన్నుల వంద శాతం వసూలుకు కార్యాచరణ చేసి, బిల్ కలక్టర్లకు రోజువారీ లక్ష్యం పెట్టి, ఆ దిశగా వసూలుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నగరంలో 4 మేజర్ రోడ్ల విస్తరణ పనులు పురోగతి లో ఉన్నట్లు, డిమాలిష్ పూర్తయి, డ్రయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. పనుల్లో స్థలాలు కోల్పోతున్న అర్హులైన అందరికి పరిహారం అందజేయాలన్నారు. నిరుపేదలు స్థలాలు కోల్పోతే, డబల్ బెడ్ రూమ్ లు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాణిజ్య సముదాయాల దగ్గర ఫుట్ పాత్ ఉండాలన్నారు. నగరంలో 40265 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్లు, దరఖాస్తు రుసుము చెల్లించిన దరఖాస్తుదారుల క్షేత్ర పరిశీలన పూర్తిచేయాలన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగంచే చేపడుతున్న అమృత్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 100 కోట్లతో 68 వివిధ అభివృద్ధి పనులు మంజూరు కాగా, 24 పనులు పూర్తి అయినట్లు, 19 పనులు పురోగతి లో ఉండగా, 24 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. ఖిలా రోప్ వె కి భూసేకరణ పూర్తయినట్లు అన్నారు. కబేలా కు రెవెన్యూ శాఖ సహకారంతో స్థల సేకరణ చేయాలన్నారు. నగరంలో 105.65 కోట్లతో 388 సివిల్ పనులు మంజూరు కాగా, 190 పనులు పూర్తి అయినట్లు, 112 పనులు పురోగతి లో ఉండగా, 30 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. అగ్రిమెంట్ పూర్తయిన పనులు వెంటనే మొదలెట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఒకే కాంట్రాక్టర్ కొన్ని పనులు చేస్తున్నప్పుడు, అన్ని పనులు సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు. పనుల వెనుకబాటు, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కలెక్టర్ అన్నారు. నెల రోజుల్లో నగరంలో స్పష్టమైన మార్పు రావాలని, నగరం పరిశుభ్రంగా, పచ్చగా ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉండాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరం ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తో పనిచేయాలన్నారు. ఈ సమీక్ష లో సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, డిసిపి రాజ్ కుమార్, ఏసిపి వసుంధర, డిఇ లు, ఏఇ లు, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, జవాన్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**–అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**–ఒక్క డెంగీ కేసు కూడ రాకుండా చూసుకోవాలి**

**–ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు హెచ్చరించారు. మండలం లోని మంగాపురం తండా, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో శనివారం పర్యటించారు.పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏఎనీయం,ఆశా కార్యకర్తలకు,మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శు లకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.వర్షాకాలం సీజన్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు. ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఒక్క డెంగ్యూ కేసు కూడా నమోదు కాకుండా చూసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా నిత్యం పరిరక్షణ చేయాలని కార్యదర్శులకు సూచించారు. రహదారుల వెంట మురుగునీరు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించి పనులు చేపట్టాలని సూచించారు. క్లోరి నేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జ్వర పీడితులను గుర్తించి స్థానికంగా ఉన్న వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. యం.యర్రయ్య, వైద్యులు,వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలను సందర్శించిన తహసీల్దార్ రాంబాబు



**మధిర సూర్య మేజర్ న్యూస్**
మండలం పరిధిలోని కృష్ణాపురంలోని జ్యోతిబా పూలే, సాంఘిక సంక్షేమ పాఠశాలలు, కళాశా లలను శనివారం మధిర మండల తహసీల్దార్ రాంబాబు పరిశీలి ంచారు. ఎడ తెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండలంలోని గురుకులాలు, సంక్షేమ హాస్టల్ లను పరిశీలించి వర్షాల వలన కలిగే వివిధ సమస్యల వివరాలను అడిగి తెలుసుకొని తగు చర్యలను సూచనలు, సలహాలను సంబంధిత అధికారులకు తెలిపా రు. కార్యక్రమములో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**కల్లూరు జులై26(సూర్య న్యూస్):**
కల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో టౌన్–2 ఫీడర్ కల్లూరు నుండి ఖమ్మం వెళ్లేటప్పుడు రోడ్డుకి ఎడమ పక్కన విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏ ఈ వెంకటేట్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 27 జూలై 2025

# వంశరాజ్ లు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి...వీఎస్ఎస్

**-వంశరాజ్ రాష్ట్ర మహిళ కార్యదర్శిగా కర్నే సరోజ,రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ గా జంగం నరసింహారావు...**





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

వంశరాజ్ లు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వంశరాజ్ సంక్షేమ సంఘం(వీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఇరిగిజ్జ మురళీకృష్ణ అన్నారు .తెలంగాణ వంశరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ నగరంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం పట్టణానికి చెందిన కర్నే సరోజను రాష్ట్ర మహిళ సంక్షేమ కార్యదర్శిగా,జంగం నర్సింహా రావును రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు.రాష్ట్ర కమిటీలో పదవులు లభించిన వారికి నియామక పత్రాలను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీకృష్ణ,కార్యదర్శి చిందం పాండు అందజేశారు.ఈ సందర్భంగా సరోజ,నర్సింహా రావును పలువురు బంధువులు,మిత్రులు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వంశ రాజ్ ల అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన

సూర్య ప్రతినిధి ఖమ్మం



పచ్చదనం పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్డు నందుగల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం పర్యావరణం పై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలను నాటారు. అనంతరం విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జీవ వైవిధ్యానికి మద్దతనిస్తాయి పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి అని, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను తీసుకున్నప్పుడు వాటి ద్వారా వచ్చే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మొక్కల పెంపకం కార్యక్రమం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయమని తెలిపారు. కాలుష్య నివారణ రహిత యంత్రాలను వినియోగించాలని సూచించారు. ధ్వని కాలుష్యం, వాహన కాలుష్యం, తగ్గించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛభారత్ ను తమ విద్యాసంస్థల్లో అనుసరిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టీ.ఎల్.ఎన్. శర్మ , వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, సత్యనారాయణ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జమలాపురం పాఠశాల విద్యార్థులకు తోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



మండల పరిధిలోని జమలా పురం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జమలాపురం గ్రామానికి చెందిన తోట సాంబశివరావు,వారి తనయుడు తోట. కృష్ణ శంకర్ హైదరాబాదులోని ఆర్.వి కన్సల్టెన్సీ మరియు తోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందమంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను ప్రధానోపాధ్యాయురాలు నాగులంచ జ్యోతి, తోట ఫౌండర్ తోట సాంబశివరావు చేతుల మీదుగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి10 నోటు పుస్తకములను అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వత్సలదేవి,బాలకృష్ణ లక్ష్మి, సాంబశివ రావు, లాజర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు నందు ఖమ్మంలోని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో చేయాలి**

**-సర్దార్ పటేల్ స్టేడియం లోని నూతన క్రీడా కోర్టు లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**

**-ఖమ్మం నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**









ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శనివారం నగరంలో పర్యటించి కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఖానాపురంలోని నూతనంగా నిర్మిస్తున్న యు.పి.హెచ్.సి. భవన పనులు, బైపాస్ రోడ్, ఖానాపురం ప్రధాన రహదారి లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డైనేజి (యుజిడి) పనులు, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అథ్లెటిక్ కోర్టు, ఇండోర్ స్టేడియం పనులు, ఇల్లందు క్రాస్ రోడ్ లో ఫుట్ పాత్ పనులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగర ప్రజలే కాక, జిల్లాప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం నగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచేలాగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచి ంచారు.ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా వసతుల పనులను నాణ్యతతో ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. స్టేడియాల ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు మానవ హక్కుల్లో భాగమే

**-హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం**








వైరాసూర్యమేజర్ న్యూస్ః-

బాలల హక్కులు మానవ హక్కుల్లో, భాగమేనని హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం తెలిపారు. వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న విజ్ఞాన సరదా శనివారంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఎల్. నవీన జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన" బాలల హక్కులు -మన పాత్రలిఅనే అంశంపై ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదూరి ఆనందం మాట్లాడుతూ, బహుజన అభ్యుదయ సేవా సంస్థకు అనుబంధంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ని స్థాపించి ప్రజలలో మానవ హక్కుల గురించి ప్రచారం చేస్తున్నామని తెలుపుతూ, భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల రాజ్యాంగం అన్నిట్లో అత్యుత్తమైనదని తెలుపుతూ, బాలల హక్కులు మానవ హక్కుల్లో భాగంగానే భావించాలని కోరారు .భారత రాజ్యాంగం ప్రపంచాలకు ఆదర్శమని ,ఇందులో బాలలు, విద్యార్థులకు సంబంధించి అనేక హక్కులు పొందపరచడం జరిగిందిఅని తెలిపారు. ప్రస్తుత భారత దేశ రాజ్యాంగంలో 467 ఆర్టికల్స్, 12 షెడ్యూల్, 25 భాగాలు ఉన్నాయని, ఇందులో 30 నుండి 35 వరకు మానవ హక్కుల గురించి తెలుపుతున్నాయని తెలిపారు .భారత రాజ్యాంగంలో సుమారు మానవ హక్కుల గురించి 30 ఆర్టికల్లో పొందుపరచడం జరిగిందని తెలిపారు .భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, భారత ప్రజలందరికీ ఇదొక పవిత్ర గ్రంథం లాంటిదని భావించాలని తెలిపారు. ఆర్టికల్ 5 ప్రకారం ఏ వ్యక్తిని కూడా శారీరకంగా మానసికంగా హింసించకూడదని, ఆర్టికల్ 26 ప్రకారం ఉచిత విద్య పొందటానికి అవకాశం ఉందని తెలిపారు .దీని ప్రకారం 2009లో విద్య హక్కు చట్టం రావడం జరిగింది అని తెలిపారు. విద్యార్థులు అందరూ కూడా సమయాన్ని వృధా చేయకుండా తమ హక్కులను గమనించి, తమ లక్ష్యాల గురించి నిరంతరం శ్రమ పడాలని కోరారు. తమ లక్ష్యసాధనలో ఎదురవుతున్న అనేక ఇబ్బందులు అధిగమించి తమ చివరి లక్ష్యం సాధించాలని తెలిపారు. తమ తల్లిదండ్రులు యొక్క ఆశయాలను నెరవేర్చడానికి నిరంతరం తపించాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలలు, విద్యార్థులకు సంబంధించిన అనేక చట్టాల గురించి తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యల్. నవీన జ్యోతి మాట్లాడుతూ, ప్రతి శనివారం ఇంటర్ విద్య బోర్డు వారి ఆదేశాల ప్రకారం విద్యార్థుల శారీరక, మానసిక వికాసం సంబంధించి తమ కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలుపుతూ ,బాలల హక్కుల గురించి తెలియజేసిన ఆదూరి ఆనందంకి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ జాతీయ మహిళా కన్వీనర్ ఆదూరి మణి, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు, కళాశాల టీచింగ్ ,నాన్ -టీచింగ్ సిబ్బంది,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి ఆదూరి ఆనందం, మణి దంపతులకు చిరు సన్మానం చేయడం జరిగింది.

# ఏదులాపురం పిఏసిఎస్‌లో ఆకస్మిక తనిఖీ

**- నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారి**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఏదులాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఏసిఎస్ ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా నిల్వల పరిస్థితిని పరిశీలించారు.తర్వాత రైతులతో ముఖాముఖి చర్చ నిర్వహించిన ఆయన, జిల్లాలో యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని, ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అంతేకాకుండా పల్లెగూడెం గ్రామంలోని ఎరువుల దుకాణాలను కూడా పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, మొక్క పెరిగిన అనంతరం నానో యూరియా వాడాలని, దాని ప్రయోజనాలను వివరించారు.నానో యూరియా వాడకంతో మొక్కలకు 90 శాతం వరకు అవసరమైన నత్రజని అందుతుందని, అది మొక్క ఎదుగుదలలో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. రెండవ మరియు మూడవ దశల్లో కూడా నానో యూరియాతో నత్రజని అందించవచ్చని చెప్పారు.ఎరువులను తగిన మోతాదులో మాత్రమే వాడాలని, అవసరమయ్యేంతవరకే కొనుగోలు చేయాలని, లేనిపోని అపోహలతో ఎక్కువగా నిల్వ చేసుకోవొద్దని, ఆయన రైతులకు స్పష్టం చేశారు. అధికంగా ఎరువులు వాడితే భూమి సారాన్ని కోల్పోతుందన్న సంగతి గుర్తు చేశారు.ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి జె.క్షమానగేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకావ్యం, ఆదర్శ్, సొసైటీ కార్యదర్శి మహ్మద్ అలా, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం జిల్లా కమిటీ అధ్యక్షులు మారగాని వెంకట గౌడ్ అధ్యక్షతన జరిగిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సలహాదారులు వేముల నరసింహారావు టెక్నాలజీ ద్వారా ఎలా ముందుకు సాగాలో టెక్నాలజీని ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివరించారు. ఫోటోగ్రాఫర్ల కుటుంబ భరోసా పై చర్చించారు. నూతన కమిటీ మండల అధ్యక్షులుగా కొనకాల మధు, సెక్రెటరీ చాట్ల వీరభద్రం, ట్రెజరర్ జిల్లెల్ల కృష్ణ చైతన్య లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కనకారావు, తిరుపతి రావు, మల్లెల సతీష్, హరేంద్రనాథ్, తిరుమల రావు, ఖమ్మం అధ్యక్షులు రఘు, కల్లూరు అధ్యక్షులు రాంబాబు మోదుగు, అనంతోజు శ్రీనివాసరావు, మరకాల మధు, వేముల సీతారాములు, పేర బత్తుల శ్రీనివాసరావు, గోదా శ్రీనివాసరావు, వత్సవాయి కనకాచారి, జిల్లెళ్ళ ప్రసాద్, మల్లెల రాంబాబు, వేముల రవికుమార్, రంగాచారి, మిద్దె భాస్కర్, గోపాల్, రామచంద్ర, రంజాన్ వల్లి, హరీష్, హరికృష్ణ వెంకటనారాయణ, జగదీష్, ఈశ్వర చారి, తేజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ త్రివేణి









**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** 1999 సంవత్సరం జూలై 26వ తేదీన భారత సైన్యం సాధించిన అద్భుత విజయం. కార్గిల్ పర్వత ప్రాంతాల్లో పాకిస్తాన్ సైనికులు భారత సైన్యంపై జరిపిన దాడికి దీటైన జవాబు కార్గిల్ యుద్ధం ఈ యుద్ధంలో అమరులైన భారత జవాన్లను స్మరిస్తూ భారతదేశ విజయానికి వారు అర్పించిన త్యాగాలకు నివాళు లర్పిస్తూ ప్రతి సంవత్సరం మనం జూలై 26వ తేదీ ని కార్గిల్ విజయ్ దివసుగా జరుపుకుంటాం. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలు, సైనికుల వేషధారణలో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అమరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు దేశభక్తి ఎదురైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాకిస్తాన్ లాంటి దాయాది దేశాలు కవింపు చర్య కారణంగా భారతదేశం యుద్ధం చేస్తుందే తప్ప భారత్ ఎవరిపైనా దాడికి పాల్పడదని శాంతియుతంగా భారతిని కవ్విస్తే భారీ మూ ల్యం తప్పదని మన సైన్యాలు రుజువు చేశాయని పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ యుద్ధాంతరం పాకిస్తాన్ ఏకాకి దేశంగా ప్రపంచం ముందు నిలబడిందని అంతేకాకుండా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించే ఒక వికృత రాజ్యాంగ ప్రపంచానికి తేటతెల్లం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని భారత అమరవీరులకు నివాళులు అర్పించారు.

# న్యాయవాద పట్టభద్రుల ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడు షెడ్యూల్డ్ కులముల న్యాయవాద పట్టభద్రుల ఉచిత శిక్షణ పథకంనకు సంబంధించి 2025-26 విద్యా సంవత్సరానికి ఇ-పాస్ వెబ్సైట్ నందు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులముల న్యాయవాద పట్టభద్రులు జూలై 31 లోపు ఇ-పాస్ వెబ్సైటు నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.అర్హతలు జతపంచవలసిన ధ్రువ పత్రములున్యాయశాస్త్రంలో పట్టభద్రులై ఉండాలని, మీసేవ ద్వారా పొందిన కుల ధ్రువీకరణ పత్రం,మీసేవ నుండి పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం రూ.2.00 లక్షల లోపు,10 వతరగతి నుండి డిగ్రీ వరకు మార్కుల జాబితా స్టడీ సర్టిఫికెట్స్, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ మొదలైనవి కలిగి ఉండాలన్నారు.జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక కాబడిన న్యాయవాద పట్టభద్రులకు (03) సంవత్సరాలు సివిల్ క్రిమినల్ లా నందు ఉచిత శిక్షణతో పాటు రూ.50,000/-బుక్స్ స్టేషనరీ కింద గ్రాంట్ నెలకు రూ.3,000/- ఉపకార వేతనం బార్ కౌన్సిల్ రేజిస్ట్రేషన్ ఫీజు రీయంబర్స్ మెంట్ చేయబడుతుందని తెలిపారు.



# ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్స్‌లో యస్.బీ. ఐ.టి కి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనితో యస్బిఐటి కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా యస్బిఐటి విద్యార్థులకు అందించిన స్ప్రింగ్ బోర్డ్ ఆన్ లైన్ ప్లాటుఫారం లో తమ కళాశాలలో నూతనంగా మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందిన జంపాల సింధు అత్యధిక సర్టిఫికెట్స్ పొంది జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విద్య మొదలు కాకమునుపే అడ్మిషన్ పొందిన నాటి నుంచే ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా కోడింగ్ క్లాస్ ల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తద్వారా ఈ కౌన్సిలింగ్ సమయంలో విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించాలనదే సద్వినియోగించుకోవాలని తమ ఉదేశ్యం అని తెలిపారు.ఇన్ఫోసిస్ సంస్థ తో గత సంవత్సరం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న నాటి నుండి స్ప్రింగ్ బోర్డ్ ద్వారా అనేక ఇంటర్న్షిప్ లు, హ్యాకాథన్ లు, సర్టిఫికేషన్స్ మరియు ఇండస్ట్రియల్ విజిట్స్ చేశామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి.ధాత్రి తెలిపారు.తరగతి గదులలో నే కాకుండా ఇంటి వద్ద నుండి కూడా విద్యను అందించేందుకు అనేక రకాల ఆన్లైన్ ప్లాటుఫారం లను తెచ్చామని, ఐ. బీ. ఏం స్కిల్స్ బిల్డ్ కోడ్ తంత్ర, ఈ సంవత్సరం నుండి ప్రముఖ విప్రో కంపెనీచే గుర్తింపు పొందిన కళాశాలలో యస్బిఐటి ఉండటం గర్వ కారణమని , దీని లో భాగంగా కళాశాల సిబ్బందికి కంపెనీలో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది తెలిపారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా తమ కళాశాల ఈ విద్యా సంవత్సరంలో 445 పై చిలుకు ప్లేస్మెంట్ అందుకోగలిగిందని హర్షం వ్యక్తం చేశారుఈ నెలలో జాతీయ స్థాయిలో అత్యధికంగా 148 సర్టిఫికేషన్స్ పూర్తి చేసి తమ విద్యార్థిని జంపాల సింధు రెండవ స్థానంలో నిలవడం కేవలం తమ కళాశాలకే కాకుండా, ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ డాఎజి.రాజ్ కుమార్ తెలిపారు. కాలం అన్నింటికన్నా విలువైనదని కనుక ఉన్న సమయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ సంధర్భంగా కళాశాలలో అడ్మిషన్ పొందిన జంపాల సింధు ను కళాశాల యాజమాన్యం సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, వివిధ విభాగపు అధిపతులు డా. సుప్రియా మీనన్, డా. కె. స్ఫూర్తి, డా. అమిత్ బిందాజ్ , డా.చరణ్ సింగ్, డా. పద్మావతి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం

**-4కోట్ల 32 లక్షలు నిధులు మంజూరు చేసిన**
**-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**-కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపిన నాయకులు, ప్రజలు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఐదు గ్రామాల ప్రజల సౌకర్యార్థం 4 కోట్ల 32 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.మండల పరిధిలోని రాయ గూడెం,బుద్ధారం మధ్యలో వాగు పై ఉన్న వంతెన గత సంవత్సరం వర్షాల కారణంగా కొట్టుకుపోవడం జరిగింది. బుద్ధారం,రాయిగూడెం, కొంగర,కట్టుకాసారం,అప్ప నరసింహాపురం గ్రామాల ప్రజల సౌకర్యార్థం సమస్యను మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ద్వారా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా మంత్రి వంతెన నిర్మాణం కోసం 4 కోట్ల 32 లక్షలు మంజూరు చేసినట్లు నాయకులు వెల్లడించారు.ఆలోచించి ఐదు గ్రామాలకు ఆటంకం కలగకుండా బ్రిడ్జి మంజూరు చేసిన మంత్రి పొంగులేటికి ఐదు గ్రామాల నాయకులు,ప్రజలు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ ఏఎంసి చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్లకుంట నాగేశ్వరావు,నంబూరి రామారావు, లక్ష్మీనారాయణ,సారధి, సురేపల్లి ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి

**-ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య**




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శనివారం కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం తెచ్చిన చట్టం తో భవిష్యత్ లో పెన్షనర్ల భద్రతకు పెనుప్రమాదం పొంచి ఉందని,పెన్షనర్ల హక్కులు కాలరాస్తుందని, పెన్షనర్లు అప్రమత్తం గా ఉండాలని కోరారు.

నగదు రహిత ఆరోగ్య పథకం తక్షణం అమలు చేయాలని, బకాయిపడ్డ డి. ఆర్. సత్వరం నగదు పూర్వకంగా చెల్లించాలని, ప్రత్యేకోపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేసి పెన్షనుకు పరిగణించాలని, సీనియర్ సిటిజన్లు అయిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలసత్వర పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.వయోవృద్ధులైన పెన్షనర్లకు దూరాభారంగా, అసౌకర్యంగాఉన్న ఖమ్మం సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణానికి మార్చాలని, వెల్నెస్ సెంటర్ కు అన్ని హంగులతో కూడిన నూతనభవనం నిర్మించాలని జిల్లా శాఖ కోరుతున్నట్లు ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ తెలిపారు. పెన్షనర్ల సమస్యల సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎస్జిపిఏటి ని బలోపేతం చేసుకోవాలని వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి కోటేశ్వరరావు, విశ్రాంత మండలవిద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు లు కోరారు.సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కరాచారి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శరత్ బాబు, వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, ప్రసాదరావు, రామనాథం, గుర్రాల శ్రీనివాసరావు, ప్రకాష్, కామారపుశ్రీనివాసరావు,మధుకర్ రెడ్డి, లక్ష్మయ్య, కంచుమర్తిపుల్లయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# టూ టౌన్ బిజెపి సన్నాహక సమావేశం విజయవంతం

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



బి.జే.పి టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకట నారాయణ ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశా నుసారం ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ అధ్యక్షతన ఈనెల 29వ తారీకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పెద్దలు ఎన్ రామచంద్ర రావు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం విచ్చేస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమం గురించి సన్నాహక సమావేశం 53వ డివిజన్ గట్టయ్య సెంటర్ నేహా అపార్ట్మెంట్లో జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య పాల్గొని, ఖమ్మం టూ టౌన్ లో 15 డివిజన్లో గాను పది డివిజన్లకు సంబంధించిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, రాష్ట్ర అధ్యక్షుడికి టూ టౌన్ కమిటీ నుండి పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీతో జన సంద్రోహంతో ఆహ్వానం పలకాలని, తెలియజేశారు, ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జి తోడూపు నూరి రవీందర్, 43వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జి మాజీ మండల అధ్యక్షులు తాజానూత భద్రం, 44వ డివిజన్ శక్తి కేంద్రీ ఇన్చార్జి 2 టౌన్ ఉపాధ్యక్షులు పాశం శ్రీనివాసరెడ్డి, 49వ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్జి ఈశ్వర్ ప్రగడ రామారావు, 51వ డివిజన్ శక్తి కేంద్రీ ఇన్చార్జి కంటెస్టెడ్ కార్పొరేటర్ నక్క రవి గౌడ్, 52వ డివిజన్ సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్జి దాసరి మధు, 53వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జి, ఖమ్మం టూ టౌన్ ట్రెజరర్ దాసరి వీరభద్రం, 54వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు సీనియర్ నాయకులు ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి, జిల్లెల్ల నాగరాజు, పువ్వాడ నాగేందర్, 56వ డివిజన్ శక్తికి ఎదురు ఇంచార్జి సీనియర్ నాయకులు వల్లభనేని పుల్లయ్య, 57వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జి టూ టౌన్ ఉపాధ్యక్షురాలు ఇనుగుర్తి ఉపేంద్ర, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నివారించండి పర్యావరణాన్ని పరిరక్షించండి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కు జ్యూట్ బ్యాగును అందించిన పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత కడవెండి**

ఖమ్మం (సూర్య బ్యూరో):



కార్గిల్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ను పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కడవెండి వేణుగోపాల్ మర్యాదపూ ర్వకంగా కలిసి జ్యూట్ బ్యాగులను అందించి సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారించి భావితారలను పరిరక్షించాలని కోరారు . పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రతి ఒక్కరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ని నివారిస్తూ జ్యూట్ బ్యాగులు , గుడ్డ సంచులు , పర్యావరణహితమైనటువంటి వస్తువులనే వాడే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకునిరావాలని కోరారు .

# నిశ్చయ తాంబూలాల శుభకార్యాలకు హాజరైన మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



శ్రావణమాసం లో పెళ్లి ముహూర్తాలు ప్రారంభం కావడంతో ఇన్నాళ్లు వేచి చూసిన జంటలకు ముహూర్తాలు నిశ్చయమవుతున్నాయి. శనివారం నాడు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పుచ్చకాయల కృష్ణ యాదవ్ - భద్రమ్మల కూతురు నవ్య- గిరిధర్. ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు పుచ్చకాయల కోటయ్య యాదవ్, పుచ్చకాయల శ్రీనివాసరావు చిత్తారు రామకృష్ణ, బండారు ప్రభాకర్ యాదవ్, చిత్తారు వెంకటేశ్వరరావు గోను చంద్రశేఖర రావు, చింతలచెరువు సుందరయ్య, భానోత్ నరసింహా నాయక్ శీలం పుల్లయ్య తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# 29వ డివిజన్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

**-స్థానిక 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర సరిత ఉపేందర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఖమ్మం నగరంలో స్థానిక 29 డివిజన్ ప్రకాష్ నగర్ కార్పొరేటర్ కొప్పెర సరిత ఉపేందర్ క్యాంపు కార్యాలయంలో శనివారంమంత్రి తుమ్మల నాగేశ్వరావు , సీఎం రేవంత్ రెడ్డి సహాయంతో లబ్ధిపొంది అర్హులైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు ప్రకారం కట్టుకోవాలని అలాగే ఇచ్చిన సమయం ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో డిఇ.జగన్ , 29వ డివిజన్ డివిజన్ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరావు , ఉపాధ్యక్షులు రావుల ఉపేందర్ , డివిజన్ సెక్రెటరీ గుడ్ల శ్రీనివాసరావు , రమణయ్య , నల మాస్ శీను , పాక రాజ్యం , ఇంద్రమ్మ ఇల్లు కమిటీ సభ్యులు నూకల ఐలయ్య , నక్క నీలమ్మ , ఆశా వర్కర్ కరుణ తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ రోడ్డు ప్రమాదంలో మాధారం వాసి మృతి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జూలై 26) భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం సోములగూడెం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారేపల్లి మండలం మాధారం గ్రామానికి చెందిన తూరపాటి రాజు(30) మృతి చెందాడు. మాధారం బుడిగజంగాల కాలనీకి చెందిన తూరపాటి రాజు ద్విచక్రవాహనంపై గ్రామాల్లో తిరుగుతూ గ్యాస్ స్టవ్ల రిపేరు పని చేస్తుంటాడు. శనివారం పాల్వంచవైపు పని నిమిత్తం వెళ్లాడు. లక్ష్మీదేవిపల్లి భద్రాచలం రహదారి సోములగూడెం వద్ద వర్షానికి అదుపుతప్పిన మోటర్ సైకల్ ప్రమాదావశాత్తు డివైడర్ను ఢీ కొట్టింది. ఈప్రమాదంలో రాజు రోడ్డుపై పడి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య రమణ, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంచారజాతికి చెందిన రాజు కుటుంబం అతని ఆదాయం పైనే ఆధారపడి జీవిస్తుంది. భార్య రమణ కూలీ పనులు చేస్తూ భర్త చేదోడుగా ఉంటుంది. కుటుంబ పెద్ద మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితికి వెళ్ళింది.

సూర్య
www.suryaa.com
ఆదివారం 27 జూలై 2025

# భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి....



**-ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్**
**-యూరియా అక్రమ రవాణా జరగకుండా అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాలి**
**-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలి**
**-ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ నిర్వహించిన జూమ్ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సురేంద్ర మోహన్, శనివారం హైదరాబాదు నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, యూరియా నిల్వలు, సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు, రేషన్ కార్డులు మంజూరు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, మున్నేరు వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఆపద మిత్ర వాలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో యూరియాకు సంబంధించి రెండు లక్షల టన్నుల దిగుమతి తగ్గిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తగినంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా నిల్వలు దారి మళ్లించి కొన్ని పరిశ్రమలు చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వరద విపత్తుల నిర్వహణ కోసం కలెక్టరేట్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వరద ఉధృతి ప్రకారం ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయో మ్యాపింగ్ చేశామని అన్నారు. ప్రస్తుతం ఖమ్మంలో మున్నేరు 7.5 అడుగులు మాత్రమే ఉందని పరిస్థితి కంట్రోల్లో ఉందని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో కొంతమంది యువతను ఎంపిక చేసి ఆపద మిత్రులుగా విపత్తుల నిర్వహణపై శిక్షణ అందించామని, ప్రస్తుతం వారిని అలర్ట్ గా ఉంచామని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వరదల నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో 8, 5 మున్సిపాలిటీలలో 13, మండల స్థాయిలో 54 రిలీఫ్ క్యాంపులు గుర్తించి అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. చెరువు కట్టలు తెగితే అవసరమయ్యే ఇసుక బస్తాలను కూడా అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. వరదఉధృతంగా ఉన్న సమయంలో రాకపోకలు నిలిపి వేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో 24 మంది సభ్యులతో ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు 4 బోట్లతో, 24 మంది సభ్యులతో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు 2 బోట్లతో సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వరదల సమయంలో అవసరమయ్యే మైక్ సెట్, టార్చ్ లైట్, రోప్స్, సేఫ్టీ జాకెట్లు మండలాల వారీగా అందుబాటులో పెట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల వాతావరణ పరిస్థితులను కూడా ఎప్పటి కప్పుడు అంచనా వేస్తున్నామని, నూతనంగా 5 గేజ్ పాయింట్లను ఏర్పాటు చేసి 3 గంటలు ముందుగానే నీటి ప్రవా హ వివరాలను తెలుసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. వార్తల నేపథ్యంలో అధికారులంతా హెడ్ క్వార్టర్ లో




ఉండాలని ఆదేశాలు జారీ చేసామని అన్నారు. ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందని, మరో 2500 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, ఆగస్టు 3 వరకు అవసరాలకు యూరియా సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు నెల అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అదనపు యూరియా అలాట్మెంట్ చేయాలని అన్నారు. ప్రతి సేల్ ఆన్ లైన్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎరువులు డైవర్ట్ కాకుండా పక్కా నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు డెంగ్యూ 16, చికెన్ గున్యా 1, మలేరియా 2 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదు కేసులను కూడా ఫాలో అప్ చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టామని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని, కేసులో నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టమని అన్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రివర్యులు రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారని, మిగిలిన కార్డులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆగస్టు 10 లోపు మండలాల్లో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో ఖమ్మం నుండి మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సి.పి.ఓ. శ్రీనివాస్, డి.ఎం. సివిల్ సప్లైస్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ఎస్. ఈ. ఇరిగేషన్ ఎం. వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్




**- కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి.**
**- టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమరపుడి శరత్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో సంఘటిత అసంఘటిత కార్మికుల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని సకాలంలో జీతాలు లేక నెలల తరబడి జీతాలు పెండింగ్లో పెట్టడం తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయని జీతాలు ఈఎస్ఐ పిఎఫ్ తదితర చెల్లింపులు గురించి కార్మికులు అడిగితే పనిలో నుంచి తొలగిస్తామని బెదిరించడం నిత్యకృత్యమైందని సింగరేణి హాస్పిటల్ ప్రభుత్వ సంస్థల్లోని యూనివర్సిటీలలో , మున్సిపల్ లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బందిని తీవ్ర మానసిక వేదనకు ఏజెన్సీలు మరియు కాంట్రాక్టర్లు గురి చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా ఈనెల 31న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు.

సత్తుపల్లి మున్సిపల్ కార్మికులతో జరిగిన జనరల్ బాడీ లో శరత్ మాట్లాడుతూ భారాస ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగులు కు అన్యాయం చేసింది అంటు గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది ప్రభుత్వ సంస్థలు అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చి వేతనాలు పెంపుదల చేస్తానని మధ్యాహ్న భోజన పథ క కార్మికులకు ఆటో కార్మికులకు 10 వేల నుండి 12,000 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది . సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పూనుకుంటానని కనీస వేతనాలు జీవో లను సవరిస్తానని ప్రకటించింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త సీసాలో పాత సార సన్నంగా వ్యవహరిస్తుందని కార్మికులను ఉద్యోగులను నష్టం చేసే విధంగా పని గంటల పెంపు జీవోను 282లో తీసుకురావడంతో కార్మికుల పట్ల ఉద్యోగస్తుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అంత ప్రేమ కనబరుస్తుందో అర్థం అవుతుందని వారు అన్నారు. హమాలీ మిల్లు భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి మరింత జటిలంగా తయారైందని వారు అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 31న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాలు జయప్రదం చేయాలని వారు కార్మికులను కోరారు. పని గంటల పెంపు జీవో 282ను తక్షణమే రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ ను విరమించుకోవాలని, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తు తీర్మానం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కార్మికులందరికీ 26 వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని, కనీస పెన్షన్ ను 9000 రూపాయల చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ళ పుల్లారావు, పూచి రవి, ప్రవీణ, సుధాకర్, సాంబయ్య, యశోద, పుల్లమ్మ, ఏసమ్మ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలందరికీ 12వేలరూపాయలు ఇవ్వాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు**



**వైరాసూర్యమేజర్ న్యూస్::**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉపాధి కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం వైరా రూరల్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ తుమ్మల జాన్ పాపయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ పేదలు చాలా దోపిడీకి గురవుతున్నారని, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పేదలను పట్టించుకోవట్లేదని, వ్యవసాయ కార్మిక సంఘం మహిళలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, రెండు వందల రోజులు ఉపాధి పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, బడ్జెట్లో ఉపాధి హామీ నిధులు పెంచాలని, అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కూలి బీమా అమలు చేయాలని, కూలీలకు ఉచిత విద్య, వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్ ను ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు 21 మంది మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండలం నాయకులు కారుమంచి జయరాజు, నల్లమోతు రాజబాబు, తాళ్లూరి నాగేశ్వరరావు, నాగబాబు, ప్రకాష్, సామినేని బాబు, జక్రిపోతుల పుష్పరాజ్యం, షేక్ రెహనా, షేక్ పాతిమ, షేక్ మజీద్ బి, షేక్ ప్రైనా బి, యనమద్ది రామకృష్ణ, భాగం రామకృష్ణ, కారుమంచి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు యూరియ కొరత తీర్చాలి - రైతు సంఘం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై)పంటలకు యూరియా కొరతను రైతులను వేధిస్తుందని దానిని వెంటనేతీర్చాలని తెలంగాణరైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకంబరం, వజ్జా రామారావులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడికాపులు కాస్తున్నారన్నారు. కారేపల్లి మండలంలో యూరియా ను కారేపల్లిలో ఉన్న సొసైటీ, రైతు ఆగ్రోస్ ల ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. అరకొరగా స్టాక్ వస్తుండటంతో దూర ప్రాంతాలైన రేలకాయలపల్లి, చీమలపాడు, కమలాపురం, మాధారం రైతులు మండల కేంద్రానికి వచ్చే లోపే యూరియా నిల్వలు అయిపోతున్నాయన్నారు. దీంతో రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం యూరియా అమ్మకం కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అవసరానికి తగిన విధంగా ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాసిన్నినాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, ఎరిపోతు భద్రయ్య, వల్లభినేని మురళి తదితరులు పాల్గొన్నారు.